THE ANDHRA PATRIKA-MADRAS

శ్రీమద్భగవద్గీత
వ్యాఖ్యానకర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

3/8/74

చరణీ వారి
ప్రేమ
నేడే చూడండి!

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 7 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 7-4-1952 వెల 1 అణా హాలి 0 1 2

వివిధపక్ష నాయకులతో రాజాజీ సమాలోచనలు సమాప్తమైనట్లే

పిడుగులుపడి 6 గురి దుర్మరణం

—(o)—

కేరళలో ఉరుములు, మెరుపులతో కుంభవృష్టి

త్రివాంద్రం ఏప్రిల్ 5: త్రివాంద్రంలోను తన్నటి తన ప్రాంతాల్లోను పిడుగులుపడడం వల్ల ఆర్గురు మరణించారని తెలుస్తున్నది. నిన్నసాయంకాలం ఉరుములు మెరుపులతో రెండు గంటలపేపు భారాపాతంగా వాన కురిసింది. కొన్నిప్రాంతాల్లో చెట్లు కాలిపోయాయి. పిడుగులవల్ల పలువురికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది. మూనార్ అనే ప్రదేశంలో గాయపడ్డ వారిలో విశేషభాగం స్త్రీలు కూర్చొటు నుంచి తిరిగివస్తూ వాన ఒక చోట కంటానుకొన్నారు. అక్కడ ఉండ్డరు స్త్రీలు పడిపోయి వారు త్రివాంద్రంలో ఒక పాత కట్టడి కనిపోయింది. ఇంకా పలువురిని ఆసుపత్రిలో చేర్చారు

మిల్లులలో వస్త్రోత్పత్తి తగ్గించి వేయడానికి యజమాన్ల నిర్ణయం

2 వేల మంది కార్మికులకు నిరుద్యోగం

బొంబాయి, ఏప్రిల్ 5: బొంబాయిలో రెండు బట్టల మిల్లులు మూడోపిప్పు పనిని మూసివేయడానికి నిశ్చయించిన కారణంగా 2 వేలమంది కార్మికులకు రేపటినుంచి పని లేకుండా పోతున్నది. ఈ మిల్లుల్లో ఒక రెండు, మూడు షిఫ్టులను ఆపివేస్తున్నవి

ధరలు తగ్గి, మిల్లుల్లో వస్త్రం పేరుకొని పోవడం ప్రారంభం అయిన దగ్గరనుంచీ కూడా బొంబాయి ప్రభుత్వం కార్మికుల పరిస్థితిని ఒక కంటితో కనిపెడుతూ వేచుంది. ప్రభుత్వం లెక్కల ప్రకారం ఇంతవరకు పని పోయిన కార్మికులు 500 కాకా తేలారు

పోతే బొంబాయి మిల్లుల యజమానులుగూడా అహ్మదాబాదు మిల్లు యజమానుల నిర్ణయించిన విధంగానే ఉత్పత్తిని తగ్గించడానికి నిశ్చయించగల కూడదలు కన్పిస్తున్నాయి. అప్పుడే చిలకపిల్లులు 100 పైచిలుకు ఉత్పత్తి 40% తగ్గించాయి

అహ్మదాబాదు మిల్లు యజమానుల నిర్ణయాన్ని గూర్చి వ్యాఖ్యానాలకు దిగుతున్న లాంకాయి మిల్లుల యజమానులు ఇప్పటి గూడా పరిస్థితి అప్పటి దుర్లేకే అధ్వాన్నంగా వున్నదని అంటున్నారు. మేలిరకం గుడ్డలు ఏదోవిధంగా పదిలేపద్దతులు కన్పిస్తేగాని, ఈ ఉత్పత్తిని తగ్గించక తప్పక పోవచ్చునని ఒక మిల్లు యజమాని అన్నాడు

అయితే వీరు ఈ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చేముందు ఈ సమస్యను గూర్చి కూలంకషంగా భారత ఆర్థిక మంత్రితో చర్చించగలరని తెలుస్తున్నది. ఆయన రేపు ఇప్పటికి వస్తున్నారు. ఒక వారంరోజులు వుంటారు

బొంబాయిమిల్లుల్లో దాదాపు 55,60 వేల చేళగుడ్డ పేరుకొని పడివున్నట్లు అధికారులైనవారు చెప్తున్న ఉజ్జాయింపులవల్ల తెలుస్తున్నది. అందువల్ల కొన్ని మిల్లులు ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న గుడ్డను పేర్చేందుకు చోటు కన్పించక కొట్టుకుంటున్నాయి

పరిస్థితి ఈ విధంగా వున్నదన్న మాటే గాని, ఈ మేలిరకం గుడ్డ ధర మాత్రం తరగకపోవడంలేదు గా తరగలేదు. ప్రభుత్వం వారు ఈ మధ్య ఈ రకంగుడ్డ ఎగుమతికి గాను ప్రకటించిన ఏర్పాట్లవల్ల పరిస్థితి బాగుపడి, ఈ వస్త్రాలధర ఇంకా పెరుగుతుందన్న నమ్మకంలోపడి టోకు వ్యాపారస్థులు తాము ముట్లాడుతున్నట్లు కన్పిస్తున్నది. అయితే కొన్నిరకాల వస్త్రాలధరలు ముదిరి మూల్యాలకన్నా గూడా తక్కువ పలుకుతున్నాయి. 10,15 పరసెంటు తక్కువ పలుకుతున్నాయి. అయినా కొనేవాళ్ళు కన్పించడంలేదు. ఒక్కప్పుడు రోజుకు 50 వేల గజాలగుడ్డను అమ్మిన ఒకానొక మిల్లు తాలూకు టోకుదుకాణంలో ఈరోజుల చూస్తే 3 వందల గజాలగుడ్డను అమ్ముడం గగనంగా కన్పిస్తున్నది

ఈ వ్యవహారాన్నంతా సమాలోచన చేస్తూ బొంబాయి ప్రభుత్వ వ్యాఖ్యాత ఒకరు కాస్త్రీప్రభుత్వం వారుగాని, కేంద్ర ప్రభుత్వం వారుగాని మిల్లులయజమానులు పరిశ్రమలలో బలవంతంగా నిరుద్యోగాన్ని తెచ్చిపెట్టచూస్తే, చూస్తూ వూరుకోదలచుకోవలేదని స్పష్టంచేసారు. భారత ప్రభుత్వంవారేమి, రాష్ట్రప్రభుత్వం వారేమి పరిశ్రమయొక్క కష్టాలను గుర్తించి కొన్ని సహాయాలను ఏర్పాట్లను, అది ఈ కష్టాన్ని గడవగలందు లభగాను ప్రకటించారు అని పనిచేసి తగినఫలితం కనపడటానికి కొంతకాలం

(2-వ పేజీ చూడుడు)

మంత్రుల జాబితాను సిద్ధంచేయడంలో దాదాపు కడపటి ఘట్టం

గవర్నరుకుత్వరలోనే సమర్పణ: రంగాగారికి పార్టీనాయకుని లేఖ

మద్రాసు, ఏప్రిల్ 6. "ఇవాళ ఇప్పుడగింది ఏమి ఉండదని నేను నిన్ననే చెప్పాను" అని మద్రాసు శాసన సభల కాంగ్రెసుపక్షనాయకులు చక్రవర్తి రాజగోపాలాచారి గారు, మంత్రివర్గ నిర్మాణభారాన్ని స్వీకరించిన తర్వాత ఆరో రోజున పత్రికాప్రతినిధులతో చెప్పారు. శ్రీ రాజగోపాలాచారిగారి మంత్రుల జాబితా తయారు అఖరుఘట్టంలోకి వచ్చిందనీ, ఆయన గవర్నరుకు ఏక్షణమైనా జాబితాను సమర్పించవచ్చుననీ, ఇతర పార్టీలతో చేసే రాయబారాలు ముగింపుకు వచ్చేసిన్లేననీ రాజగోపాలాచారిగారి అంతరంగికులు చెబుతున్నారు

మంత్రుల జాబితాను రాజాజీ రేపు గవర్నరుకు సమర్పించినా ఆశ్చర్యం ఉండ నవసరంలేదని చెబుతున్నారు

రంగాగారికి రాజాజీ లేఖ

ఇవాళ ఉదయం కృషికర్లోక్ పార్టీకి సంబంధించిన డి మునిరెడ్డిగారు రాజగోపాలాచారిగారిని దర్శించి కృషికర్లోక్ పార్టీ తీర్మానాన్ని ఆ పార్టీ నాయకుని వైఖరిని గూర్చి సంప్రదింపులు జరిపారు. కృషికర్ పార్టీవారి వైఖరినిగూర్చి రాజగోపాలాచారిగారికి తెల్పిన పండితోలకు మునిరెడ్డిగారు కూడా తాఖీదు ఇచ్చినటులు తెలుస్తోంది. కడకు పూర్వకాలమైన సహకారాన్ని కృషికర్ పార్టీవారు ఇస్తామనడం అంతి సంతోషకరం గాదనీ, ఎట్టిషరతూ లేకుండా నిస్వార్థంగా రంగాగారు సహకారాన్ని ఇస్తామంటే తాము సంతోషధిరితులమయ్యే వారమనీ రాజగోపాలాచారి గారు అభిప్రాయ పడినటుల అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు. ఆయా పార్టీల నాయకులు ముందు కు రావడానికి ఇష్టపడి జాతీయ ఆయాపార్టీల సభ్యులు ముందు సహకారం చేసి, కాంగ్రెసు మంత్రివర్గానికి తోడ్పడవచ్చునని రాజగోపాలాచారిగారు అంటున్నటుల తెలుస్తోంది. రాజగోపాలాచారిగారు తమవద్దకు వచ్చిన కృషికర్లోక్ దూత మునిరెడ్డి గారి ద్వారా రంగాగారికి ఒక లేఖ పంపినటుల ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియవచ్చింది

ఆర్గురు సభ్యులుఉన్న కామన్వీల్ పార్టీ నాయకులు ఎం ఎ మాణిక్య వేలు నాయకర్ గారు నిన్న రాజగోపాలాచారిగారిని చూసి రాత్రి రాయవెల్లూరు వెళ్ళారు. మళ్ళీ పోవు వారంఉదయం వారినికలుసుకుంటారు. తాము మద్రాసులో సుస్థిరమైన మంచి ప్రభుత్వాన్ని, కాంక్షిస్తున్నామనీ, తమ పార్టీవైఖరిని గూర్చి రాజాజీకి సోమవారం తెలుపగలమనీ నాయకర్ గారన్నారు

క్రమజీవులపార్టీకి చెందిన నేలం సుబ్రహ్మణ్యంగారు తిరిగి తమపార్టీ నాయకులైన రామస్వామి పడయాచి గారితో మంగళవారం రాజగోపాలాచారిగారినిచూసి, పార్టీవైఖరిని, సహకారం చెయ్యలిందీ, లేనిదీ వివరిస్తారు. నిన్నమధ్యాహ్నం వి సి పళనిస్వామిగౌండర్ ఎం ఆర్ రామచంద్రన్ (తిరుపత్తూరు) పటగిరి (పాలయకోట) గారలు రాజాజీని చూచారు. కొందరు స్వతంత్రులు కాంగ్రెసులో చేరడానికి, కొందరు సహ సభ్యులుగా చేరి పనిచెయ్యడానికి అంగీకరించారంటున్నారు

అంగ్లో సహసభ్యులు కడపటి రెడ్డి, పాలబిలస సంగం నాయుడు, లుకలాపు లక్ష్మణదాసుగారలు ఇవాళ ఉదయం రాజగోపాలాచారిగారిని చూశారు. ఎల్ ఎస్ కరలయార్, ఎస్ ఎస్ వరదాచారి మున్నగువారు గూడా రాజగోపాలాచారి గారితో సంప్రతింపులు జరిపారు

అందాల పోటీలు నిందార్హములు

పురుషోత్తమదాసు టాండను గారి నిరసన

ఆలపోత్తు, ఏప్రిలు 5: శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంలో అలహాబాదులో దివ్య దైవిక్య సమాజంవారి యాజమాన్యమున జరిగిన సభలో కాంగ్రెసు మాజీ అధ్యక్షులైన పురుషోత్తమదాసు టాండనుగారు ఉపన్యసిస్తుయిలా అన్నారు

ఉత్తమ భారతజాతీయ ఆదర్శములు, సీతారాముల పవిత్రచరిత్రమునందు నిర్వచింపబడి ఉన్నాయి. మన అంతరంగంలో సంస్కారం వికాసం కలగక పోయినట్లయితే, మనము బాగుపడలేము. వృద్ధిలోకి రాలేము. సౌందర్యం అనేది మన శరీర ఆకారంలో లేదు. మన అంతరంగికమైన సుగుణ సంపత్తిలో ఉంది. ప్రస్తుతం భారతదేశంలో సౌందర్య పోటీపరీక్షలు పూర్తిగా గర్హింపదగినవై ఉన్నాయి. దర్శ సౌందర్యంకాదు మనకు ప్రధానమైనది. ఆత్మ గుణ సౌందర్యం మనకు కావాలి

'పౌరధర్మాలను విరివిగా ప్రచారం చెయ్యాలి'

స్థానికసంస్థల బాధ్యత: కార్పొరేషన్ స్వాగత సభలో గవర్నర్ శ్రీప్రకాశ ఉద్బోధ

మదరాసు, ఏప్రిల్ 5 సిటీ కార్పొరేషన్ ఇవ్వాళ సాయంత్రం మదరాసు గవర్నరు శ్రీశ్రీ ప్రకాశగారికి పౌరసన్మానపత్రము సమర్పించింది

గవర్నరు శ్రీ శ్రీప్రకాశగారు సమాధానం ఇస్తూ పౌరులు పౌరజ్ఞానమును అలవరచుకొనవలసిన ఆవశ్యకతను వక్కాణించి కరపత్రములు, పోస్టర్లు, ప్రసంగాల ద్వారా పౌరులకు వారియొక్క వారి కుటుంబము, ఇరుగుపొరుగు యొక్క ధర్మములను ప్రచారంచేయాలని మునిసిపాలిటీలకు సలహా ఇచ్చారు

"మదరాసులో ఏ రంగంలోనైనా ఉద్దండులు న్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మన రాసు పాత్ర సరుచూచి ఎవరైనా గర్వించక తప్పదు. అయినా అనేక క్లిష్ట సమస్యలు న్నాయి. శ్రేష్ఠ శ్రేణికి చెందిన మదరాసు పౌరులు వానిని పరిష్కరించగలరని విశ్వసిస్తున్నాని గవర్నరు గారన్నారు

"నన్ను మదరాసుకు పరాయివానిగ ఎంచటానికి వీల్లేదు. మూడుటం వానికి మదరాసుకు 2 శతాబ్దాల సంబంధం వుంది. అనేకసార్లు ఇక్కడకు వస్తూ వుండేవారం. ఇప్పుడు రాజకీయ, ఆధ్యాత్మిక జ్ఞానోదయం కోసం వచ్చానని గవర్నరుగారు చెప్పారు

గవర్నరుగారు, శ్రీమతి కామినీదేవి గారితో కలిసి రిప్పన్ భవనము నకు రాగానే మేయరు శిబగతుల్లా, డిప్యూటీ మేయరు శ్రీమతి అహల్యా బాయి, కమిషనర్ శ్రీ సి పరసింహం గార్లు స్వాగతమిచ్చారు. గవర్నరుతో కూడ శెక్రటరీ-శ్రీ హనుమంతం సి ఎం మూర్తి మిలిటరీ శెక్రటరీ మేజరు జి ఎస్. రెడ్డి గార్లు వున్నారు

తరువాత గవర్నరుగారిని కౌన్సిల్ హాలుకు తీసుకొనివచ్చారు. అక్కడ వేచివున్న ప్రముఖులలో శ్రీ సి రాజగోపాలాచారిగా రోకరు గవర్నరు, శ్రీమతి కామినీదేవి, ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగార్లు ఆసీనులైన వేదికపైకివచ్చి కూర్చొన వలసిందిగ మేయరు రాజాజీని కోరారు. పౌర సన్మానమునకు ప్రధానవ్యాయమూర్తి శ్రీ ఎ వి రాజమన్నార్, మంత్రి ఎ బి పెట్టి, స్పీకరు జె శివషణ్ముగం పిళ్ళై, ఏరియాకమాండర్ మేజర్ జనరల్ మిహిలే, డా॥ వి పట్టాభి సీతారామయ్య, బి గోపాలరెడ్డి మొదలయిన ప్రముఖులు వచ్చారు

మేయరు పౌరసన్మానపత్రమును సమర్పిస్తూ గవర్నరుగారిని ప్రశంసించి ప్రధానమంత్రి తిగినవారిని మదరాసుకు సంపారని అన్నారు

గవర్నర సన్మానమునకు కృతజ్ఞత తెలుపుతూ ఇలా అన్నారు

"మీ పరాయ పనకారమంతో ఈ చరిత్రాత్మకమైన రాష్ట్రమునకు నా చేతిసైనంతి సేవ చేద్దామనుకుంటున్నాను"

వరసగా వాపలులేక రాష్ట్రం ఇబ్బందులో బాధపడతోంది. ఈ విషయాన్ని అందరూ గుర్తించారు. రాష్ట్రపతి నాకు మాటిమాటికి నివేదికలు పంపమని వ్రాశారు. ప్రధానమంత్రి 2 లక్షలు పంపారు. ఇక్కడ ఇబ్బందిని ఏర్పాటుచేశాం. వర్షాలు లేనందువల్ల నీ నగరంలో నీటి యెద్దడి కూడ ఏర్పడింది. ప్రభుత్వం కార్పొరేషన్ సహకారంతో తీసుకుంటున్నందుకు చాలా సంతోషం. ప్రజలు సహకరించనిదే ఏ మునిసిపాలిటీ సక్రమంగా పని చేయలేదు. ఎడ్యుకేషన్ బడ్జెటులో పౌర

(2 వ పేజీ చూడుడు)

"భారతీయ విద్వాంసులు వాదోపాసన గొప్పది"

జగద్విఖ్యాత వాయులీన విద్వాంసుడు మెనుహిన్ ప్రశంస

ఢిల్లీ, ఏప్రిల్ 5. ఫిడేలు వాద్యములో ప్రపంచములో కెల్ల ప్రవీణుడని పేరుమ్రోగిన యెహూదీన్ మెనుహిన్‌గారు ఢిల్లీలో నేడు పత్రికావ్రతినిధులతో మాట్లాడుతూ యిలా అన్నారు

పాశ్చాత్య సంగీతానికి భారతీయ సంగీతానికి పోటా పోటీ అనేదిలేదు. అతిసున్నితమైన స్వరభేదములను స్వర ప్రస్తారములను భారతీయులు శ్రద్ధగా తికకదీతుగానిని ఆనందిస్తారు. పాశ్చాత్య పాటకచ్చేరీలకు వచ్చేజనులు ఇంత తికకదీతుగా వాదోపాసన చేసినట్లుగా ఆలకించరు. చెవికింపుగా మధురమైన నినాదం వారికివినిపిస్తేచాలు. పాశ్చాత్యులకు ప్రధానమైనది "హాయి." భారతీయులకు స్వరప్రస్తారం ప్రధానం. పాశ్చాత్య సంగీతంలోని ఒడుగులను పోకడలను భారతీయులు శ్రద్ధగా పరిశీలించి విమర్శించగలరు కాని, భారతీయ సంగీతమును అంతశ్రద్ధగా విమర్శించి పరిశీలించగలరు కాని, భారతీయ సంగీతము అంతశ్రద్ధగా ఆలకించి ఆనందించగలరు కాని, ఇదివరకు గ్రాండ్ మ్యూజిక్కుగా (పెద్ద సంగీతంగా) మాత్రమే ఈ శాస్త్రశుద్ధ సంగీతము ఉండవచ్చు. ఇటీవల భారతీయసంగీతవిద్వాంసులకు భారత ప్రభుత్వాధ్యక్షుడు ఢిల్లీలో సన్మానించి వారికి బహుమానముల నిచ్చారు. స్వతంత్ర భారతదేశం తన సంగీతకళను అవిధంగా గౌరవించింది. భారతీయ ప్రజాజీవితాన్ని ఉన్నతంగానే నిలుపు శాస్త్రీయ ప్రపంచంలో ఏమాత్రం తీసిపోదు.

ఈజిప్టుకు స్టెర్లింగు విడుదల

లండన్, ఏప్రిల్ 5: 1951 లో ఈజిప్టుకు బ్రిటన్‌కు జరిగిన ఒప్పందం ప్రకారం, బ్రిటన్ ఈజిప్టుకు స్టెర్లింగు నిలవలలోనుంచి ఏటా కోటి పౌండ్లు విడుదల చేయవలసివుంది. ఈ ఏడాది ఈ విధంగా విడుదల చేయవలసిన కోటి పౌండ్లను మామూలు ప్రకారం దపాలవారిగా కాకుండా ఏకమొత్తంగా వెంటనే చెల్లించి చేయడానికి బ్రిటన్ అంగీకరించినట్లు కైరోలోని బ్రిటిషు రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్సన్ ఈ జిప్టు విదేశాంగమంత్రికి ఈవేళ తెలియజేశాడు. తమకు ఈ ఏడాదిలో రావలసిన డబ్బంతా ఇంటనే చెల్లించకపోయినట్లయితే, ఈజిప్టు బ్రిటన్‌కు మధ్య వ్యాపారం దెబ్బతిని పోగలదని ఈజిప్టుప్రభుత్వం బ్రిటన్‌కు లోగడ విజ్ఞప్తిచేసింది. ఈజిప్టుపట్ల సౌహార్దపూర్వకంగా బ్రిటన్ ఈ విజ్ఞప్తికి అంగీకరించినట్లు తెలుస్తున్నది

స్పెయిన్

లండన్, ఏప్రిల్ 5. స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకో జరుపుతున్న అత్యాచారాలపట్ల అధిక్షేపణ తెలుపుతూ, పాశ్చాత్య రాజ్యాలు ఇటీవ నియంతితో సంధి చేసుకోవటం ప్రజాస్వామ్యానికి క్షేమంకాదని కొక్కి చెబుతూ, అంతర్జాతీయ సోషలిస్టుపార్టీ కార్యవర్గం ఈ వేళ ఇక్కడ ఒక తీర్మానం చేసింది

తృతీయ కూటమిని ఏర్పరిచే సమస్యపైసోషలిస్టులపర్యాలోచన

లండన్‌లో 15 రాజ్యాల ప్రతినిధులసభ

లండన్, ఏప్రిల్ 5: 15 దేశాల తాలూకు సోషలిస్టుల ప్రతినిధులు నేడిచ్చట సమావేశమై, ఐరోపా సమస్యలను పరిశీలించడానికి గాను ఒక సంఘాన్ని స్థిరంగా ఏర్పాటు చేశారు

ఈ ప్రతినిధులంతా సోషలిస్ట ఇంటర్నేషనల్ కార్యవర్గం తాలూకు వారు. వీరు నేడు బ్రిటన్, ఫ్రాన్సు బెల్జియం, హాలండు, స్కాండినేవియా జర్మనీ, ఇటలీ సోషలిస్టు పార్టీలను ఈ సంఘానికి తమతమ ప్రతినిధులను నియమించ వలసిందిగా కోరారు

ఈ సమావేశంలో ఆసియా సోషలిస్టుల తృతీయవర నిర్మాణ సిద్ధాంతాన్ని గూర్చిగూడా చర్చలు జరిగాయి. జపాను సోషలిస్టు పార్టీ వామపక్ష నాయకుడు శ్రీ కిదాకిసకా ఈ తృతీయవర్గ నిర్మాణాన్ని ఆసియా సోషలిస్టులు బలపరుస్తారని, ఈ ఉద్యమానికి ఇండియా బర్మా సోషలిస్టు పార్టీలు నాయకత్వం వహిస్తున్నాయని చెప్పారు. అయితే జపాను సోషలిస్టుపార్టీ దక్షిణ పక్ష నాయకుడు యూషియోదా మోరి, తన వర్గానికి అటి సిద్ధాంతంలో నిశ్చయం లేదని అన్నాడు

సోషలిస్టు ఇంటర్నేషనల్ ఆస్ట్రేలియా నెలలో మిలాన్‌లో సమావేశ మౌతుంది. ఈ లోపల ఈసభలో చర్చకు పెట్టేందుకు గాను ఒకకమిషన్‌వారు పనకబడివున్న దేశాలను గూర్చి ఒక నివేదికను తయారు చేస్తారు. అయితే ఆ సమావేశంలో ఈ సమస్యకన్నా ముఖ్యమైన సమస్యలుగా ఐరోపాకు సంబంధించిన సమస్యలు తరిగతేతక జరుగుతాయి.

విమాన ప్రమాదం

బొంబాయి ఆల్బరూ, ఏప్రిల్ 5 — కిందటిరాత్రి యిక్కడ రేవ్లేస్టేషన్‌కు సమీపంలో 2 మిలిటరీ రవాణా విమానాలు ఢీకొని నేలకు కూలిపోయాయి. విమానం నిండా ప్రయాణీకులు అంతా మొత్తం 15 మంది మరణించారు.

కొత్తమంత్రివర్గంతో సమయోచిత సహకారానికి కృషికర్లోక్‌పార్టీ నిర్ణయం

పార్టీ వ్యక్తిత్వాన్ని వదులుకునేది లేదని తీర్మానంలో స్పష్టీకరణ

సంకీర్ణమంత్రివర్గ మేర్పడాలని రంగాగారిప్రకటన

మదరాసు, ఏప్రిల్ 5 ఆంధ్ర కృషికర్లోక్ పార్టీ కార్యవర్గము శాసనసభలో కృషికర్లోక్ పార్టీ సభ్యుల సమష్టి సమావేశంలో ఈ రాష్ట్రంలో మంత్రివర్గమును ఏర్పాటు చేయుటకు బాధ్యతవహించిన శ్రీ సి రాజగోపాలాచారి గారితో కొన్ని బాధ్యతలకు లోబడి సహకరించాలని తీర్మానించారు అయితే, యథార్థమైన ప్రజాస్వామ్యపార్టీలు, శక్తుల బలంతో సంకీర్ణమంత్రివర్గ నిర్మాణం తమ అభిమతమని పునరుద్ఘాటించారు

ఏ సమస్యకు ఆ సమస్యను ఎప్పటికప్పుడు పరిశీలించి విమర్శించే స్వేచ్ఛను కృషికర్ లోక్‌పార్టీ వుంచుకుంది

సంకీర్ణ మంత్రివర్గము ఏర్పడినదానిని ప్రత్యక్షంగా పరిపాలనలో భాగస్వాములగుటకు సాధ్యపడదని పార్టీఅభిప్రాయముగ వున్నట్లు తెలుస్తున్నది

"మాపార్టీ కాసన సభ్యులు కాంగ్రెసుతోగాని మరి ఏ ఇతర పార్టీతోగాని "సహ సభ్యులుగ" చేరటం అనేది లేదనీ మాపార్టీ అభిప్రాయ పడినట్లు సంకీర్ణ మంత్రివర్గం ఏర్పడే వరకు రాజాజీ మంత్రివర్గంలో ఏ పదవినైనా అంగీకరించుట కృషికర్ లోక్‌పార్టీకి మనస్కరించలేదని" కాసన సభలో కృషికర్ లోక్‌పార్టీ నాయకుడు శ్రీ గొతులచ్చన్నగారు సహకారాంతరం విలేఖరులతో అన్నారు

కృషికర్ లోక్‌పార్టీ నాయకుడు శ్రీ యస్ జి -రంగాగారు "సమయోచిత సహకారం" అనే పదాలను వ్యాఖ్యానిస్తూ ఈ మాటలకు పనుకపెద్ద చరిత్రవుందనీ ఇవి సి ఆర్ దాస్ కాలంనుండీ వస్తోందనీ అంటే ఇచ్చి పుచ్చుకోటం, సలహా సంప్రదింపులతో వ్యవహరించటం అనీ అన్నారు. ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు గూర్చి కృషికర్ లోక్‌పార్టీవారు సంప్రదించి చెప్తూ వుండాలని మా ఉద్దేశ్యం. అల్లాగే కృషికర్ లోక్ పార్టీ కూడా మంత్రివర్గమునకు సంబంధించిన తీర్మానాలను ప్రతిపాదించే ముందు వారితో సంప్రదించి చేస్తారు

కాంగ్రెసు మంత్రివర్గముతో సంబంధం లేకుండా స్వతంత్రంగా వుంటూనే రాజాజీ మంత్రివర్గముతో సహకరించాలనే విషయం తీర్మానంలోగల విశదీకరణ రంగాగారి భావించారు. ప్రస్తుత పరిస్థితులలో సంకీర్ణ మంత్రివర్గము" తప్ప ఉత్తమోత్తమ

2 వ పేజీ చూడుడు

సింహళంలోని భారతీయులు

కొలంబో, ఏప్రిల్ 5 సింహళంలో 1947 వ సంవత్సరంలో జరిగిన జనరల్ ఎన్నికలలో భారతీయ వోటర్ల సంఖ్య 3 లక్షలవరకు వుండి కాని లేవు మేలో జరిగే జనరలు ఎన్నికలలో సుమారు 8000 మందికి మాత్రమే వోటింగు హక్కు వుంటుంది. 1950 లో అదివరకు వోటర్లుగావున్న అనేకమందిభారతీయులపేర్లు కొట్టివేసి కొత్త జాబితాలు తయారుచేశారు. ఈసారి జరిగే ఎన్నికలు 1950 వ సంవత్సరపు జాబితా ప్రకారంగానే జరుగుతాయి. సింహళంలోని స్థితిగతుల గురించి ఈ ఎన్నికల తతంగం గురించీ, భారతప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తాము సమాచారం పంపుతూనే వున్నామని భారతీయ హైకమీషనర్ కార్యాలయ ప్రతినిధి చెప్పారు

"శాంతియుత మార్గాన మలయా స్వాతంత్ర్యాన్ని సాధిస్తుంది"

ఢిల్లీ విలేఖరులసభలో నాయకుని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిలు 5 మలయాలో శాంతియుతమైన పరిణామ పద్ధతుల ద్వారా స్వాతంత్ర్యాన్ని సముపార్జించడం తమ ఆశయమని, తమ మలయా స్వతంత్రపక్షం విప్లవమార్గాలను అనుసరించదని దాతో అన్‌బీన్ జాఫర్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టంచేశారు

తమకు స్వాతంత్ర్యం లభించేలోపుగా, చైనావాళ్లను తెచ్చుకొని తమ నెత్తిమీద ఎక్కించుకోవడం అన్నది మలయనుల భావం కాదని ఆయన అన్నారు

ప్రస్తుతం మలయాలో 24 లక్షల మంది చైనావారు వున్నారు. వీరిలో 8 లక్షల మంది మాత్రమే మలయా పౌరులుగా వున్నారు. మలయా జనాభాలో మలయనుల సంఖ్య సగం మాత్రమే. ఇదిచూచి కొంతమంది మలయనులను చైనావారు ముంచివేస్తారని అనుకుంటున్నారు. కాని అది జరుగుతుందని నేను భావించడంలేదు. ఎందుచేతనంటే ఈ మలయన్ చైనీయులు మలయన్‌లుగా మారిపోతారు అని ఆయన అన్నారు

వీరుగాక మలయాలో 8 లక్షల మంది భారతీయులు, సింహళీయులు వున్నారు. వీరిలో చాలామంది మలయాలో వుండిపోవడానికి నిశ్చయించుకున్నారు.

రాబడిపన్నుపంపిణీ

మధ్యభారత్ సూచన

గ్వాలియర్, ఏప్రిల్ 5 రాబడి పన్నుపంపిణీ సందర్భంలో 'ఎ', 'బి' తరగతి రాష్ట్రాలమధ్య హెచ్చుతగ్గులను పాటించకూడదనీ, ఏ రాష్ట్రానికి ఇచ్చే వాటా ఆ రాష్ట్ర అవసరాలను పట్టే, నిర్ణయించాలనీ మధ్యభారత్ ప్రభుత్వం నేడు భారత ప్రభుత్వ వైనాన్స్ కమిషన్‌కి ఒక నివేదికలో సూచించింది

ఆకివీడు పోలింగు సిబ్బందిపై కేసు

ప్రాసిక్యూషన్ తరపున ఇద్దరు సాక్షుల విచారణ

(స్వకీయ విలేఖరి)

మార్కాపురం, ఏప్రిలు 8 ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భమున, ఆకివీడు పోలింగుస్టేషన్ సిబ్బందిపై దౌర్జన్యం చేసినట్లు పిటిషిలు రంగారెడ్డి (ఎం ఎల్ ఎ) కి॥ శి॥ సుంకర రామిరెడ్డి గార్లపై ఐ పి సి 506, 353 147 సెక్షన్ల ప్రకారం, ఇటివలేకు స్థానిక సబ్ డివిజన్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు కోర్టులో నిన్న విచారణకు వచ్చింది ప్రాసిక్యూషన్ తరపున యిద్దరు సాక్షులు విచారింపబడిరి మొదటిసాక్షి గిద్దలూరు సబ్ట్రెజరీ డిప్యూటీ ఇన్ స్పెక్టరు 16-1-52 న ఆకివీడు పోలింగ్ స్టేషన్ ప్రిసైడింగ్ ఆఫీసరు అయిన పి శాయ్యుల్ జాన్ గారు ముద్దాయి పిడిపిల రంగారెడ్డిగారు, గతించిన మరో ముద్దాయి సుంకర రామిరెడ్డిగారు తనను చెంపమీద కొట్టినట్లు సాక్ష్యంలో తెలిపారు వారి సాక్ష్యం సారాంశం

"16-1-52 న ఆకివీడు గ్రామంలో రాత్రి ఎనిమిది గం ల వరకూ పోలింగు జరుపబడింది. చేతులకు సున్నపు వేయనిదానా అయిపోయినందున పోలింగు ఆపుచేయబడింది రాత్రి అంతా ఎన్నికల లెక్కలు తియాటచేస్తూ గడిపాము 17-1-52 ఉదయం 6 గం లకు బ్యాలెట్ పెట్టెలను, బాటిని సేకరించు ఉద్యోగులకు అప్పగించినాము బ్యాలెట్ పెట్టెలు మినహా రికార్డు, గిద్దలూరులో స్వాధీనపర్చవలసి ఉన్నందున 17-1-52 ఉదయం 8 గం ల వరకూ లెక్కలు పూర్తికానందున, స్టీమరుకు వెళ్లినిని స్టీమరాగంతరము తిరిగి వచ్చునప్పుడు ముద్దాయి రంగారెడ్డి గతించిన మరొక ముద్దాయి సుంకర రామిరెడ్డిగారలు నాపై మీద కొట్టి, తిరిగి ఎన్నికలు జరుగునట్లుగా సున్నా, పిటర్లు చాలామంది నిలచి పోయినట్లున్నా స్టేటు మెంటు ఇవ్వనిదు డ ఉ ప్రాణాపాయము కలిగించెదనని బెదరించారు ముద్దాయి జీపుకారులో తనను, తన అసిస్టెంటు ప్రిసైడింగ్ ఆఫీసర్లను గిద్దలూరుకు తీసుకొనిపోయారు అద్భుట పోలీసు వారికి రిపోర్టు యిచ్చితిమి"

రెండవసాక్షి, బోర్డు ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అసిస్టెంటు ప్రిసైడింగ్ ఆఫీసరు అయిన యస్ క్రిష్ణయ్యగారు తను పాక్ష్యంలో మొదటిసాక్షి తెలిపిన కథనాన్నే తెలిపి, మొదటి ముద్దాయిఅయిన పిడిపిల రంగా రెడ్డిగారు బెదరించి చెంపమీద కొట్టినట్లు చెప్పారన్నారు

కోర్టు తేదీచదివికి ఈ ఇద్దరు సాక్షుల విచారణ అయింది మిగతా విచారణకు గాను, తేదీ 7-4-52 కి వాయిదా వేశారు

ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కుమార స్వామిగారు, ముద్దాయిల తరపున కమ్మూనల్ జాన్యులు టి రామచంద్రాశ్రీ, వి రామనారాయణ రెడ్డి, సి వెంకయ్యచౌదరి గారలు వాదించారు.

ఎన్నికల ఏర్పాట్లకు ప్రతిఫలం

మదరాసు, ఏప్రిల్ 4 జనరలు ఎన్నికల్లో వినియోగించుకున్న ఆవరణాల వగైరాల హక్కుదార్లకు ప్రతిఫలం చెల్లించే విధానమును వివరిస్తూ ప్రభుత్వంవారు చేడీ కింది ప్రకటన చేశారు:

"లోగడ జరిగిన జనరలు ఎన్నికల సందర్భంలో ఇళ్లు ఆవరణలు, బట్లు, పడవలు, పశువులు వగైరాలు వినియోగించబడినవి వినియోగాధికారులు వీటి హక్కుదార్లకు ప్రతిఫలంగా నిర్ణయించిన డబ్బు మొత్తాల విషయంలోను, వీటికి సంబంధించిన హక్కు విషయంలోను తగాదాలు ఏర్పడే ప్రతి సందర్భంలోను ప్రభుత్వం ఒక మధ్యవర్తిని తాత్కాలికంగా నియమించవలసి యున్నది ఈ విషయంలో ప్రభుత్వం హైకోర్టుతో సంప్రదించి, ఉపయోగించిన ఆవరణలు, బట్లు, పశువులు వగైరా ఏ సబార్డినేటు జడ్జి అధికారం కిందకి వస్తవో ఆ సబార్డినేటు జడ్జినే ఆ తగాదాలకు మధ్యవర్తిగా నియమించడానికి నిశ్చయించింది ఇటువంటి తగాదాలకు నియమించే ప్రతి మధ్యవర్తి నియామకం విషయంలో ఒక తాత్కాలిక ఉత్తర్వు జారీచేయవలసి యున్నది తనకు వ్యాయమైన ప్రతిఫలం నిర్ణయించబడేందుకు మధ్యవర్తి నియామకం అవసరమని ప్రభుత్వాన్ని కోరేవారు, వినియోగాధికార్లు ప్రతిఫలం నిర్ణయిస్తు ఉత్తరుగ జారీచేసిన తేదీ నుంచి 14 రోజులలోగా ఒక్కొక్క తగాదాకు పేరు పేరు పిటిషన్లు కాపులు చేసుకోవలసి యున్నది ఇవి, వాహనాలు వగైరా ఒక వినియోగాధికారి వినియోగించినప్పుడు ఒక సబార్డినేటు జడ్జి అధికార ప్రాంతానికి అని వెంటప్పుడు ఒకటిపిటిషను దాఖలుచేసుకోవాలి వేరు వేరు అధికారులు వాటిని వినియోగించినా, లేదా అని వేరు వేరు సబార్డినేటు జడ్జిల ప్రాంతాలకు చెందినా, వేరు వేరు పిటిషను చేసుకోవాలి మధ్యవర్తి నియామకంకోసం దాఖలుచేసే ప్రతిపిటిషనులో వినియోగాధికారి పేరు, వినియోగించినప్పుడు వాహనాలు వగయిరా ఉన్న స్థలాల పేర్లు, అవి ఏ సబార్డినేటు జడ్జిప్రాంతంలోకి వచ్చేది పేర్కొనవలసి యున్నది"

దక్షిణాఫ్రికా సత్యాగ్రహం

సమర సన్నాహం

శుభాకాంక్షలు

ఢిల్లీ, ఏప్రిల్ 5 జాతివిచ్ఛేద విధానపు నిర్మూలన కాపవాలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం అమలు పరచినందుకు గాను దక్షిణాఫ్రికాలోని భారతీయులు ఆఫ్రికను రేపు సత్యాగ్రహమును ప్రారంభించబోతున్నారు ఆ కాపవాలను ధిక్కరిస్తారు కొన్ని పుస్తకాలకు పూర్వము గాంధి మహాత్ముడు యిక్కడి యీ కారణంచేతనే సత్యాగ్రహం సాగించాడు ఈ సత్యాగ్రహోద్యమాన్ని అభిమానిస్తూ ఆశీర్వదిస్తూ ప్రపంచంలోని అనేక ప్రాంతాలనుండి సందేశాలు వచ్చాయి లెలజాతులు కొనటువంటి యితర జాతుల వారందరు యీ ఉద్యమానికి సుముఖులై ఎకీభవిస్తున్నారు

కాంగ్రెస్‌పార్టీ బలం

కాంగ్రెసుపక్షంయొక్క బలం 190 పైగా ఉన్నదనీ, బ్యాలెట్లే రేపు లేకపోతే ఆ తర్వాత ఏతుణాపైనా పరిశీలించినవి ఇతర పోట్ల చెప్పకొనదగిన సంఘర్షణలేమీ జరగలేదు

అమెరికా అధ్యక్షుడు సైన్యాధిపతి జనరల్ జేమ్సు వాన్ ఫ్లీట్ కు మారుడు లెఫ్టినెంట్ అధ్యక్షుడైనట్లు రేపు విమానప్రయాణం ఈరోజున ప్రకటించినది

బాంబే విమానదళం లో పైలట్ గావున్న లెఫ్టినెంట్ జాన్ ఫ్లీట్ విమానం గురువారంరాత్రి ఉత్తర కొరియాపై ఎగిరిన దాడిలో అదృశ్యమైనదని తెలుసుకున్నారు సురక్షితంగా తిరిగి వచ్చే ఆశలు లేకున్నట్లు జనరల్ వాన్ ఫ్లీట్ నేటి రాత్రి ప్రకటించారు

దక్షిణ కొరియాలోని పేగూలో కమ్యూనిస్టుగూఢచారి దళానికి చెందిన 15 మందిని ఖైదీలుగా పట్టుకున్నట్లు దక్షిణ కొరియా గూఢచారి శాఖాధికారులు ఈరోజున వెలడిచేశారు

సమితి విమానాల దాడి

టోకియో, ఏప్రిల్ 6 యుద్ధవిరమణ సంభాషణలలో పాల్గొనడానికి షాక్ ముక్ జాన్ వచ్చే సూర్యంలో నిన్న ఉదయం తమ మోటార్ బండిపై సమితి యుద్ధవిరమణాలాల దాడి జరిపి, తుపాకులు కాల్చినవని కమ్యూనిస్టు ప్రతినిధులు ఈరోజు షాక్ ముక్ జాన్‌లో ఆరోపించారు ఆ దాడిలో 69 మంది గాయపడ్డారనీ, ఒక లారీ ధ్వంసమైనదనీ వారు ప్రకటించారు

కమ్యూనిస్టు యుద్ధవిరామాలు, విమాన ధ్వంసక శిక్షణదళాల నిన్న కొరియాలో 9 సమితి యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పోలియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించినది

సమితికేంద్రకార్యాలయం (న్యూయార్క్) ఏప్రిల్ 6 ఉత్తర కొరియాలో వ్యాపించిన అంటు వ్యాధులు నిరోధానికి ప్రపంచ ఆరోగ్య సంఘం తోడ్పడుతుందని విశ్వ రాజ్య సమితి కార్యదర్శి ట్రిగ్వీ లీ ఈరోజున చైనా, ఉత్తరకొరియన్ సైన్యాధిపతులకు సూచించారు ఇటీవల చేయడం ఇది మూడవ పారి.

కృషిక్‌పార్టీ తీర్మానం

(1-వ పేజి తరువాయి)

మూరం ఇంకొకటిలేదు నియంతృత్వ దౌర్జన్య శక్తులకు స్థానం ఏర్పడకుండా వుండాలంటే ప్రజాస్వామ్య మంత్రివర్గం ఏర్పడాలి అది ప్రజాస్వామ్య మంత్రివర్గంగా వుంటే దానిని పడిలోపల నిర్వహించని రంగారావన్నారు

పార్టీ తీర్మానమును రాజాజీకి పంపుతున్నారు

తీర్మాన పాఠం

ప్రజాస్వామ్య కార్యక్రమములను విధానములను ప్రోత్సహించి తిద్వారా కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య స్థాపనకు జనబాహుళ్యమునకు తోడ్పడే ఉద్దేశ్యంతో దేశంలో దైవందిన నిర్మాణ కార్యక్రమంలోనే గాక రాజకీయ కాపవ సభా వ్యవహారాల్లో కూడా స్వతంత్ర ప్రతిపత్తిని నిలుపు కోవాలనే నిశ్చయాన్ని పార్టీ పునరుద్ఘాటిస్తున్నది మరుకు నిజాలే కర్షక మైన అంతర్జాతీయ విధానాలు, రైతు కూలీ కార్యక్రమాలతో పార్లమెంటరీ డెమోక్రసీకి బద్ధశత్రువులైన రాజకీయ శక్తుల చేతిలోకి రాష్ట్రమునువెళ్లినివ్వటం ప్రజలకు దేశానికిమహాఉపద్రవమనిపార్టీ పలుమారు విన్నవించినది

"ఈ పరిస్థితులలో రైతులు కర్మకారులు, ఇతర కార్మికవర్గాల లాభాలను ప్రజాస్వామ్యమును రక్షించుటకు యథార్థమైనప్రజాస్వామ్యపార్టీలు, శక్తులతో కలిసి మెజారిటీ సంపాదించి సంకీర్ణ మంత్రివర్గం ఏర్పరచటం ఉత్తమోత్తమమైన మార్గము ఇన్ని చిక్కులున్నప్పటికీ కాపవసభలో సంపూర్ణ మెజారిటీ లేని కాంగ్రెసుపార్టీ మంత్రివర్గమును ఏర్పాటు చేసే బాధ్యతను వహించింది"

"అయినప్పటికీ రాజాజీ హాయకుడుగ ఎన్నికయినందున ఈయత్నం ఎంతవరకు జరుగుతుందో చూడటం న్యాయమని మా అభిప్రాయం"

"కనుక ఏ పరిస్థితికు ఏ సమస్యను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజాసామాన్య ప్రయోజనకరంగా వ్యవహరించే స్వేచ్ఛను వుండుకుంటూ వారికి "సహయోగి తప్పకూడదు" (రెప్పొంసిపు కో ఆపరేషన్) ఇవ్వదలచాం"

"మదరాసు కాపవసభలో ఇదే విధంగా నిర్మాణాత్మక పార్లమెంటరీ విధానమందు ఆసక్తిగలిగిన ఇతర రాజకీయ పార్టీలు శక్తుల సహకారమును మా పార్టీ ఆహ్వానిస్తున్నది"

తీర్మానంపై రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, ఏప్రిల్ 6 "మా పార్టీవారు నిన్న సాయంత్రంచేసిన తీర్మానాలను కార్యదర్శి శ్రీ మునిరెడ్డిగారు శ్రీ రాజగోపాలాచారిగారికి ఈ వేళ ఉదయం అందచేశారు కమ్యూనిస్టు ఉపద్రవాన్ని ఎదుర్కొనడంలో శ్రీ రాజగోపాలాచారిగారి మంత్రివర్గంతో మేము హృదయపూర్వకంగా సహకరించడానికి సంసిద్ధంగా ఉన్నాము సంకీర్ణమంత్రివర్గం యేర్పడితే మంత్రివర్గంలోమాపార్టీవారుచేరడానికి వీలుఉంటుంది" అని అఖిల భారతీ కృషిక్ లోక్ పార్టీ నాయకులు శ్రీ ఎన్ జి రంగాగారు 'ఆంధ్ర పత్రిక' ప్రతినిధితో చెప్పారు

శ్రీ మునిరెడ్డిగారు పార్టీ తీర్మానాల ప్రతి మరొకటి గవర్నరుకార్యదర్శి శ్రీ హెచ్ పాంబమూర్తిగారికి కూడా అందచేశారు శ్రీ రంగాగారికి రాజగోపాలాచారిగారు వ్యక్తిగతంగా ఒక లేఖ వ్రాశారని రంగాగారు చెప్పారు

అందులో కృషిక్ లోక్‌పార్టీ వారు తమకు చేయనున్న సహకారానికి రాజాజీ తమ హర్షాభినందనలు చెల్లడిచేశారని, రంగాగారి సహకారానికి ధన్యవాదాలు అర్పించారనీ అభిజ్ఞవర్గాలవారివల్ల తెలుస్తున్నది కృషిక్ లోక్ పార్టీవారు కాపవసభలో చేసే తీర్మానాల విషయంలో కొని అవలంబించే విధానాలలోకొని కాంగ్రెసు పార్టీ నాయకులతో సంప్రతించి పరస్పర స్నేహపూర్వకమైన విధానాలు అవలంబిస్తారని తెలుస్తున్నది

గవర్నరుకు పౌరసన్మానం

(1 వ పేజి తరువాయి)

జ్ఞాపకార్థ స్థానం ఇవ్వాలి

ముఖ్యంగా చేయవలసిన రెండు పనులున్నాయి దేశవిశ్వాసాను సంఘటన పరచి స్వాతంత్ర్యాన్ని రక్షించాలి ఇదిఅంతా ఎవరి కర్తవ్యాలను వారు నెరవేర్చితే తప్ప సాధ్యంకాదు ప్రజాసేవ ఏ ఒకరి సొత్తుగాదు అది సంహార, సంఘటితానికి అతీతమైన విలక్షణమైన పనికాదని ఈ క్రింది ప్రార్థనాపాట్లోకము చదివారు

"మిత్రం ప్రాప్నుత సజ్జనాః।
జనపదేః లక్ష్మీ సమాలంబ్యతాం।
భూపాలా పరిపాలయంతు
వసుధాం।
కళ్యత్ వ్యాపకమేకనాథమనిశం
ఆ వ్యాప్తమవాప్యతాం
నీతిర్ జయతి ధ్రువోస్తు సుకృతి నాం।
కల్యాణం కురుతింజనస్య భగవాన్।
చంద్రార్ధ మౌదామణిః॥

ఉపన్యాసమైనతరువాత అల్లరు మన్, కవున్సిలర్లను గవర్నరుగారికి పరిచయం చేశారు

ముస్లింలీగు అసెంబ్లీ పార్టీ

మదరాసు, ఏప్రిల్ 6 అసెంబ్లీలో ముస్లింలీగు పార్టికి జనాబ్ కె ఉప్పి సాహెబ్ సుజాయతు నిగ ఎన్నుకున్నారు.

ప్రపంచ వాణిజ్యం

మాస్కో ఆర్థికసభలో భారతప్రతినిధి ప్రసంగం

మాస్కో, ఏప్రిల్ 5 పరస్పర సహకారంతో ఆర్థికాభివృద్ధికి కృషిచేసే దృక్పథంతో ప్రపంచవాణిజ్యాన్ని పునఃపరిశీలించాలని ఇక్కడి జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సమావేశంలో శ్రీ గ్యాన్ చంద్ ఈరోజున ఉద్బోధించారు మాస్కో సమావేశంలో పాల్గొంటున్న భారతి ప్రతినిధి వర్గానికి ఆయన నాయకుడు

భారతి ప్రతినిధి వర్గంవారి తరఫున సమావేశానికి ఒక నివేదిక సమర్పిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు:- "ఇండియా విదేశాలనుండి విశేషంగా యంత్రాలను, పరికరాలను దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉన్నది ఈ సందర్భంలో పోలియట్ యూనియన్, చెకోస్లావాకియాలవంటి దేశాల సహాయం కాంక్షనీయం"

కనుకపడిన దేశాల సమస్యలు పరిశీలించే ఉపసంఘానికి అధ్యక్షుడుగా శ్రీ గ్యాన్‌చంద్ ఎన్నుకొనబడ్డారు

చైనాకు భారతీయ రాయబార వర్గం

శ్రీమతి విజయలక్ష్మి నాయకత్వం దుర్గాబాయమ్మగారికి సభ్యత్వం

ఢిల్లీ, ఏప్రిల్ 5 ఏప్రిలు 27 తేదీన భారత ప్రభుత్వము తరఫున చైనాకు ఒక రాయబారవర్గమును ఢిల్లీ నుంచివిమానం మీద బయలుదేరి పోతోంది ఈ రాయబారవర్గమునకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నాయకత్వం వహించును కాంటాను వరకానికి ఏప్రిలు 28 తేదీకి చేరుచేరి 4 జారదులపాటు చైనాలోపర్యటనమునుచేసి తిరిగివస్తారు చైనా ప్రభుత్వము ఆహ్వానించినందువల్ల యీరాయబారవర్గమును ఇండియా గవర్నమెంటు పంపించుచున్నది ఈ రాయబారవర్గ నాయకురాలు, కార్యదర్శిగాక 18 మంది యీ దిగువ చెప్పబడినవారు చేరియున్నారు

1 శ్రీమతి విజయలక్ష్మి పండిట్ (నాయకురాలు)
2 ఆచార్య నరేంద్రదేవు (కాశీ హిందూ విశ్వవిద్యాలయ వైస చాన్సెలరు)
3 డా॥ అమరనాథ్‌జా (విద్యాబోధకుడు (గ్రంథకర్త)
4 బాలకృష్ణశర్మ (హిందీ పండితుడు కవి)
5 సి పి నాగ్పీ (గ్రంథకర్త, ప్రాచ్య చరిత్ర పండితుడు, ప్రాచ్య సాహిత్యవేత్త)
6 శ్రీమతి దుర్గాబాయి (అడ్వొకేటు, సంఘసేవా నిరతురాలు)
7 నవాబ్ జహాన్ యార్ జంగ్ (హైదరాబాదు ప్రధాన శిల్పవేత్త, ఇంజనీరు)
8 భగవంతం, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో, భౌతికశాస్త్ర పరిశోధనల డైరెక్టరు
9 నలపతిరావు, భారత దేశప్రతికా రచయితలసంఘ అధ్యక్షుడు
10 ఫ్రాంకు మోరెస్ (మైసూరు అస్ యిండియా సంపాదకుడు
11 యస్ యస్ కెంబ్రీ (బరోడావిశ్వవిద్యాలయంలో చిత్రలేఖన పండితుడు కళావేత్త)
12 బి యస్ గంగూలీ (ఢిల్లీవిశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రవేత్త)
13 శ్రీమతి శాంతారావు (భారతీయ నాట్యశాస్త్రవిశారద)
14 శ్రీమతి లీలామణి నాయుడు (నిజాంగ వ్యవహారాలశాఖ ఉద్యోగి) వీరుగాక
15 ఎ కే దార్ (భారత ప్రభుత్వానికోసంస్కృతవ్యవహార శాఖాధికారి) రాయబారవర్గ కార్యదర్శి
16 బి పి దత్తు (ప్రపంచ వ్యవహారాల భారతీయమండలియందు పరిశోధకుడు) - రాయబారవర్గ సహాయ కార్యదర్శి

హైద్రాబాదు శాసన సభ్యుల వేతనాలు

గెజెట్ ప్రకటన

సభజరిగే రోజుల్లో రోజు 1 కి 12½ రూ అలవెన్సు

హైదరాబాదు, ఏప్రిల్ 6: నేడు గెజెట్టులో ప్రకటింపబడిన హైదరాబాదు శాసనసభ (సభ్యుల జీతాలూ, అలవెన్సుల) చట్టం 1952 మేరకు హైదరాబాదు శాసన సభ్యులందరికి తలా 150 రూ ల చొప్పున జీతాలుంటాయి

ఇదికాక, వారందరికి సభ జరిగే రోజుల్లో రోజు 1 కి 12½ రూ అలవెన్సుకూడ ఇస్తారు ప్రస్తుతం మొదటిరకపు ఉద్యోగస్థులకు ఇస్తున్న విధంగా ప్రయాణపు అలవెన్సు కూడా ఉంటుంది.

ప్రపంచ సమస్యలపై స్టాలిన్-రాధాకృష్ణ చర్చ

వీడ్కోలుసమావేశంలో 30 నిమిషాలపాటుగోష్ఠి

లండన్ ఏప్రిల్ 6 మాస్కోలోని భారతీయ రాయబారి డా॥ రాధాకృష్ణన్ గారికి మార్షల్ స్టాలిన్ ఈవేళ దర్శనం ఇచ్చినట్లున్నా ఈ ఉభయులూ సమావేశమైనపుడు విదేశాంగమంత్రి విషిన్స్కీ గూడా అక్కడ వున్నట్లూ మాస్కో రేడియో వేటి రాత్రి ప్రకటించింది

భారతి రాయబారి శ్రీ రాధాకృష్ణగారు స్టాలిన్‌తో 30 నిమిషాలపాటు సంభాషించారు ఆయనతోపాటుగా రాయబార కార్యాలయంలో మంత్రిగా ఉన్న శ్రీ గుణదేవ్యాహుడా వారి సంభాషణలలో పాల్గొన్నారు

స్టాలిన్ రాధాకృష్ణన్‌లు భారతి దేశానికి ఆసియా ఖండ ప్రపంచానికి సంబంధించిన సమస్యలపై చర్చించారట వారిరువురు హృదయ పూర్వకంగా మాట్లాడుకున్నారు లోగడ లండన్‌లోని సోవియెట్ రాయబార కార్యాలయంలో పలహారాదారుగా వ్యవహరించి స్టాలిన్ అభిమానానికి పాత్రుడైన బ్లాడియర్ బాన్‌లాన్ మళ్లీ కనుపించినట్లు వ్యవహరించారు

రాయబారి పదవిలో ప్రవేశించి మొదట మాస్కో వచ్చినప్పుడు, తిరిగి ఆ పదవినుండి విరమించి వెళ్లిపోయే సమయం లోనూ కూడా స్టాలిన్ రాధాకృష్ణగారికి సందర్శనమిచ్చారు ఇది చాలా అపూర్వమైన గౌరవం 1950 జనవరిలో రాధాకృష్ణగారు మొదటిపర్యాయం ఇక్కడికి వచ్చినప్పుడు స్టాలిన్ ఆయనకు సందర్శనమిచ్చారు ఆ తరువాత ఇప్పటివరకు మార్టల్ స్టాలిన్ మరి ఏ దేశపు రాయబారిని కలుసుకోలేదు

రాధాకృష్ణగారు సోమవారంరాత్రి ఇక్కడినుండి ఇండియాకు బయలుదేరనున్నారు భారతదేశానికి తిరిగివెళ్ళే సమయంలో ఆయనకు జరిగిన అపూర్వమైన గౌరవాలుచూస్తే తన ఉభయ దేశాలమధ్య సామరస్యం పెంపొందించడానికి ఆయనచేసిన కృషి చాలా ఘనంగా సఫలమైనదని చెప్పవచ్చు

హైద్రాబాద్ రాజప్రముఖ్ ఉనికి భాషా విభజన ప్రసక్తి

సంస్థాన అసెంబ్లీలో సభ్యుల ప్రసంగాలు

హైదరాబాదు, ఏప్రిలు 6: హైదరాబాదు శాసనసభ ఇవాళ ఉదయం సమావేశమైనప్పుడు రాజప్రముఖుకు ధన్యవాద సమర్పణ తీర్మానంపై తిరిగి చర్చ కొనసాగింది స్పీకరు కాళీనాథరావు వైద్యాగారు సభాధ్యక్షతన సమావేశం జరిగింది

తీర్మానాన్ని బలపరుస్తూ యం పరమేశంగారు మాట్లాడుతూ (కాంగ్రెసు) ఇట్లన్నారు "రాజప్రముఖు ఉపన్యాసాన్ని, అందులో ఉటంకింపబడిన ప్రభుత్వ విధానాలనూ దర్శించడానికి సభవారికి సర్వవిధాలా హక్కున్నది దానివెనకా కాదనడంలేదు కాని, ఆయన వ్యక్తిత్వాన్ని ఇందులో ముందుకు లాగడానికిగాని, ఆయనపైన ఎలాటి దూషణలు చేయడానికి గాని వారికి హక్కులేదు రాజప్రముఖ్ హోదా రాజకీయాలకంటేది కాదు రాజప్రముఖ్ అంటే రాజ్యాంగకర్తృత్వ ఏర్పడిన ఒక స్థిరమూర్తిమే

ఇక, నిజానుకు ఉపన్యాసం చెప్పవలసినదీ, సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించడమూ ఇత్యాదుల విషయమై కాంగ్రెసువారు చాలా సందర్భాల్లో అడినమాటలు అనేకం తిప్పారన్నారు కొందరు సభ్యులు అవిఅన్నీ పోరాటంవాడు ప్రజలు యోగిస్తూ కచ్చిన విజ్ఞాపనలు-విషయము గనికి పోయింది కాంతి నెలకొంటున్నది ఏదో భాగ్యప్రయోజనానికైతే తప్ప ఆ విజ్ఞాపనలను కాపవసభలో ఏకరువు పెట్టడంలో అర్థంలేదు రాజప్రముఖుల ఏర్పాటుకు రాజ్యాంగం సమ్మతించింది కాగా, ఆ రాజప్రముఖులు ఎవరైనాసరే, రాజ్యాంగంలో నిర్వచింపబడిన రీతిని ప్రతిసభ్యుడూ ఆయనను గౌరవించి తీరవలసిందే ఇక సంస్థాన విభజన మాటంటారా" విభజన వలన ముప్పుతిప్పల నుండి భారతిప్రజలింకా పూర్తిగా బయటపడలేదు సంస్థాన విభజనా, భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణమూ వేరువేరు అంశాలుగా అయినా, మహత్తరాంశాలలో అవి పరస్పరాశ్రితమైనవే ఇందు విషయమై సభ్యులు మాటాడుతున్న పట్టుదల చూస్తే ఇదివరకే కష్టమైన సమస్యలను క్లిష్టతరంచేసి ఉద్యోగాలు కనపడుతున్నది అఖిలభారతి అంతస్తులో భాషా రాష్ట్రాల నిర్మాణప్రమేయం వచ్చినప్పుడు సంస్థాన విభజన ఎలాగో జరిగి తీరుతుంది"

తర్వాతి పోలీసు నాయకుడు జి రాజారాంగారు మాటాడుతూ, ముఖ్య సమస్యల ప్రస్తావనగాని, వాటి పరిష్కారం ప్రస్తావనగాని యీతరి రాప్రముఖ్ ఉపన్యాసానికి తీసుకోవాలి గోవాలకు ఏర్పాటుగా ప్రధానమంత్రి ఇచ్చిన విజ్ఞాపనలు తిప్పారనడం పర్యవసానమన్నారు రాజప్రముఖుకు ఏర్పాటు చేసిన భారాధ్యక్షుడు ఏకగ్రీవంగా కాకపోవడానికి ఎందుకు హక్కులేకుండా వుంటాడని ప్రశ్నించారు భాషాప్రయుక్తంగా సంస్థాన విభజనకన్నా ముందుగా ఆరోగ్యం తీర్చవలసిన సమస్య లెన్నో ఉన్నాయని, భాషారాష్ట్ర నిర్మాణం కొంతకాలం ఆపిపెట్టకూడదా అని చెప్పారు.

కాంగ్రెసు వ్యతిరేక ప్రదర్శనాలు

మద్రాసు, ఏప్రిల్ 6 యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ వారు కాంగ్రెసు మంత్రివర్గ నిర్మాణ వ్యతిరేక ప్రదర్శనాలను యీ వేళ చెన్నపట్టణంలో ఏర్పాటు చేశారు చాలకోటపేటనుంచి ఒక ఊరేగింపు, మైలాపూరు నుంచి మరొకటి బయలుదేరి తిరువలిక్కేణిలో జరుగబోయే బహిరంగ సభలో పాల్గొంటాయి ఆ సభలో శ్రీయుతులు ప్రకాశం పంతులు, పి రామమూర్తి ప్రభృతులు ఉపన్యసిస్తారు

చల్లపల్లి రాజకీయ పాఠశాల

ఈనెల 15వ ప్రారంభం అవుతుందని లోగడ ఎకగ్రీవం పడినట్లుగానే కృషికర్లోక్ పార్టీవారి రాజకీయ పాఠశాల చల్లపల్లిలో ఈ 19వ ప్రారంభింపబడుతుందని పాఠశాల నిర్వాహకులు ప్రకటిస్తున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

త్వరలోనే ఢిల్లీతో హైద్రాబాద్ ప్రభుత్వ చర్చ

హైదరాబాదు, ఏప్రిలు 6 "ఉస్మానియా విశ్వవిద్యాలయ పెత్తనాన్ని కేంద్రతీసుకునే విషయాన్ని గురించి సంస్థానప్రభుత్వం త్వరలోనే భారతప్రభుత్వంతో చర్చింపనున్నా" దని హైదరాబాదు ముఖ్యమంత్రి బి రామకృష్ణరావుగారు గతరాత్రి ఉస్మానియా పట్టభద్రులసంఘ సభలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు

ఈ బదలాయింపు విషయమై చేలరేగిన విమర్శల గాలిదుమారం సంగతి యావత్తూ కేంద్రప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఆయన ఆశ్వాసించారు "అయితే ఈ విషయాన్ని కేవలం భావోద్రేకదృష్టితో కాక వాస్తవిక దృష్టితో పరిశీలింపవలసి వుంటుంది"ని హామీ రావుగారు హెచ్చరించారు

"ఈ విశ్వవిద్యాలయం ప్రస్తుతం భారతిదేశంలోని బోధనాసంస్థలలో కెల్లా ముఖ్యమైనదిగా యుంది" దనీ, "భారత ప్రభుత్వ దృష్టిలో ఇది జాతీయ ప్రాముఖ్య అంతస్తు పొందుకొన్న"దనీ ఆయన చెప్పారు "కేవలమూ ఒక్క హైదరాబాదుకేకాక యావత్తు దక్షిణ భారతదేశానికి యిది ఉపయోగ పడేందుకు వీలుగా దీనిని హిందీ విశ్వవిద్యాలయంగా చేయాలని ప్రధాని నెహ్రూ చాలా ఉత్సాహపడుతున్నారు పైగా, ఈ విశ్వవిద్యాలయం విస్తరిల్లిన కొద్దీ సంస్థాన ప్రభుత్వం అదుపాలేనంతటి ద్రవ్యవనరక్రమేణ దీనికి కావలసి వస్తున్నది దీని బదలాయింపు విషయం పరిశీలించేటప్పుడు గమనింపకుండా ఉపేక్షింపవీలులేని అంశాల్లో ఇది ఒకటి" అని హామీ ఆయన స్పష్టపరిచారు

కేంద్ర సంస్థాన ప్రభుత్వాలమధ్య చర్చలు ముగిసిన తర్వాతి, అందరికీ సాధ్యమైనంత సంపూర్ణ సంతృప్తిని యిచ్చే నిర్ణయమే చేయబడుతుందని రామకృష్ణ రావుగారు హామీ యిచ్చారు

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి సంఘ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ జె వి సోమయాజులుగారు,

ప్రజాభిప్రాయ వ్యక్తీకరణ . పత్రికల బాధ్యత

విశ్వనాథంగారి ప్రసంగం

మద్రాసు, ఏప్రిల్ 6 "ప్రజాభిప్రాయాన్ని శాస్త్రపద్ధతులపై తెలుసుకోవడానికి స్వతంత్రమైన సంస్థలు ఉండాలి ప్రభుత్వ అధిపత్యం ప్రజల నిత్యజీవన వ్యవహారాల్లో విస్తృతమైనప్పుడు, ప్రజాభిప్రాయాన్ని గమనించి ప్రభుత్వం వ్యవహరించడానికి తగిన సాధనోపకరణాలను ప్రోత్సహించాలి ప్రజాభిప్రాయాన్ని కనుక్కొనే స్వతంత్రసంస్థలు విదేశాల్లో పలె ఇక్కడి ఉండటం ప్రజలకు, ప్రభుత్వానికి గూడా శ్రేయస్కరం" అని తెన్నేటి విశ్వనాథంగారు నిన్న పాయంత్రం తొలి గవర్నమెంటు సభ్యులకు ఏర్పడిన ప్రభుత్వం అదుపాలేనంతటి ద్రవ్యవనరక్రమేణ దీనికి కావలసి వస్తున్నది దీని బదలాయింపు విషయం పరిశీలించేటప్పుడు గమనింపకుండా ఉపేక్షింపవీలులేని అంశాల్లో ఇది ఒకటి" అని హామీ ఆయన స్పష్టపరిచారు

కేంద్ర సంస్థాన ప్రభుత్వాలమధ్య చర్చలు ముగిసిన తర్వాతి, అందరికీ సాధ్యమైనంత సంపూర్ణ సంతృప్తినిచ్చే నిర్ణయమే చేయబడుతుందని రామకృష్ణ రావుగారు హామీ యిచ్చారు

కేంద్ర రాష్ట్ర శాసన సభలలోని కమ్యూనిస్టుపార్టీ సభ్యులవిధానం

వివిధ రాష్ట్రాలలోపార్టీలకు కేంద్రకమిటీ ఆదేశాలు

లక్నో, ఏప్రిల్ 6 పార్లమెంటులోను, వివిధ రాష్ట్రశాసన సభలలోను ఇతర రాజకీయ పక్షాలతో కలసి యునైటెడ్ ఫ్రంట్స్ ఏర్పరిచే విష

తిరుచినాపల్లి కలెక్టరు ఔదార్యం

కర్నూలుజిల్లాకు ఒకవాగా బియ్యం, ఒకవాగా గడ్డి 800 చీరలు విరాళం

కర్నూలు, ఏప్రిల్ 4 కర్నూలు జిల్లా కలెక్టరుగారైన శ్రీ పి వి మాధవ రావుగారు యింతవరకు జిల్లాలో జరుగుచున్న క్షామ నివారణ పనులు గురించి పత్రికా విలేఖరులకు నిన్నటి దినం తెలుపుచు తిరుచినాపల్లి జిలా కలెక్టరుగారు యీ జిల్లాలోని క్షామ ప్రాంతప్రజల సహాయార్థం ఒక వ్యాగను బియ్యం, అదుము జడి గడ్డి ఒక వ్యాగను, 800 చీరలు పంపించారని, బియ్యం మార్కాపురంతాలూకా వారికి, మేతి గిడ్డలూరు వారికి, చీరలు జిలా క్షామప్రాంత ప్రజలకు పంచిపెట్టబడునని తెలిపిరి యిదిగాక దక్షిణ అమెరికాకు చెందిన ట్రినిడాడు ప్రజలు కొంత ధాన్యం సహాయంగా పంపించారని, యిది యింకా ఒక జారమురోజులలో ఇక్కడికి వచ్చు నవియు అదిరాగానే దాన్ని జిల్లాలో పని చేయుచున్న గంజికేంద్రములకు యివ్వబడునని చెప్పారు

ప్రభుత్వము నిర్వహిస్తున్న క్షామ నివారణ పనులు గురించి వివరిస్తు మార్కాపురం, కంభం, కోయిలకుంట్ల తాలూకాలలో జరుగుచున్న పనులకు సీబ్బందిని అధికంగా నియమించినవియు, జీవనాధారమునకు యిచ్చు అప్పులక్రింద రూ 55,000/- మేతికై అప్పులు రూ 15 000/- వ్యవసాయ అప్పులు క్రింద రూ 1,05,000 గంజి కేంద్రాలకై రూ 29,000/- గతి మార్చి 31 వరకు ఖర్చు చేయబడిన దనియు వెల్లడించారు

మైనరు యిరిగేషన్ పనులలో సుంజాలైన 32 పనులు జరుగుతున్న వనియు మొత్తం వీటికొరకు రూ 2,09,550/- వెచ్చించవలసి యున్నను యింతవరకు 10,000/- వ్యయముచేయబడిన దనియు యీ పనులన్నిటిని డిపార్టుమెంటువారే చేయుచున్నారని చెప్పారు యిదిగాక చెరువుల పని, కాలువ పూడికతీయుట మొదలగు పనులు కూడ చురుకుగా సాగుచున్నవని రు కంభం పట్టణములోని రజకులమ్మ కాపు చేయుటకు రూ 25,000/- ప్రభుత్వ మంజూరు అయినదని, పైచేటు బావులు కూడ 6 అడుగుల లోతువరకు ప్రభుత్వము చేయుటకు పూనుకొన్నదని తెలియు పర్చారు 49 బావులలో పూడిక తీయవలసి యున్నను గతికెల ఆఖరువరకు ఒక బావిమాత్రం పూర్తిచేయ గలిగినదని అన్నారు

ప్రజలకు నీరు పరపరాకై పబ్లిక్ పంపుసెటు పరపరా చేయుగుచున్న నీటిబాధలు యింకను రాలేదని తెలిపిరి

కంభం, మార్కాపురం తాలూకాలలో 28 రోడ్డు పనులు జరుగుచున్నవనియు అందులో 100 మందికి పైబడి పని చేయుచున్నారని హైవేసు డిపార్టుమెంటువారు కూడ 8 పనులకు రూ 8,44 000/- ఖర్చుచేయుచున్నారని చెప్పారు

రాయలసీమ క్షామ బాధితులకు గోకవరం ప్రజల సహాయం

గోకవరం, మార్చి 28 రాజమండ్రి శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘంవారు రాయలసీమ కలుపు బాధితుల సహాయార్థం గోకవరం శ్రీ దాసరి కాశీవిశ్వనాథరావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిపారు రాయలసీమ కలుపు ప్రజల ఆవశ్యకతలు, జీవకారుణ్య సంఘ సేవలను గురించి సంఘ గౌరవ కార్యదర్శి కనకం అప్పలస్వామి, ఉపాధ్యక్షుడు కొతి వీరరాజుగార్లు వుపన్యసించారు సభానంతరం జీవకారుణ్యసంఘ ఆవశ్యకతలను వాగ్ధాటి జీవితం, బుద్ధకథ చెప్పారు గోకవరం గ్రామస్థులు రాయలసీమ కలుపు బాధితుల సహాయార్థం 140 లు, 13 బస్తాల ధాన్యం 2 బస్తాల బియ్యం, 2 బస్తాల చోట్లు బట్టలు వర్తకం చేశారు

వినోభాజీ క్షామనివారణ కేంద్రం బద్వేలు తాలూకా మల్లవల్లెలో యేర్పాటు

ఆనందాశ్రమం, ఏప్రిలు 4 రాయలసీమ నిర్మాణ కార్యక్రమ సంఘ తీర్మానాను సారం, ఆనందాశ్రమం వద్ద, బద్వేలు తాలూకా మల్లవల్లెలో యేర్పాటుచేసిన వినోభాజీ క్షామనివారణ కేంద్రమును, మొన్న గ్రామాభ్యుదయశాఖా డైరెక్టరు జి వెంకటచలపతిగారు ప్రారంభోత్సవం జరిపారు యీ సందర్భంలో జరిగిన సభకు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షతను వహించారు వెంకటచలపతిగారు మాట్లాడుతూ, గ్రామస్థులు క్షామ నివారణోపాయముగా ఖద్దరు ఉత్పత్తికి పూనుకోవలెనని, యీ కేంద్రమునకు ఉచితంగా 100 రాట్నములు సరఫరా చేసెదమని వాగ్దానము చేశారు హరిసర్వోత్తమరావుగారు ఉద్యమ ప్రాశస్త్యాన్ని వివరించారు

ఈ కేంద్రాన్ని నిర్వహించుటకు పన్నెండుమంది రెడ్డిగారు పూనుకొన్నారు.

పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు వర్తక ప్రముఖుల సమావేశం ఏప్రియల్ 9 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడలోని అంగరత్న భవనములో జరుగునని, గమక పభ్యులెలరు హాజరుకావలెనని అధ్యక్షుడు పేట బాపయ్యగారు తెలుపుతున్నారు

క్షామ నివారణ సేవకులకు శిక్షణ

ఆనందాశ్రమంలో ప్రారంభం

ఆనందాశ్రమం, (కడప జిల్లా) ఏప్రిల్ 4: ఆనందాశ్రమంలో క్షామ నివారణ సేవకుల శిక్షణ తరగతులకు, మద్రాసు ప్రభుత్వపు గ్రామాభ్యుదయ శాఖా డైరెక్టరు జి వెంకటచలపతిగారు, మొన్న ఉదయం 9 గంటలకు ప్రారంభోత్సవం జరిపారు ఉత్సవ సభకు, కడపజిల్లాకలెక్టరు సి వివేకానందమూర్తిగారు అధ్యక్షతవహించారు పలువురు ప్రముఖులు ప్రజాసేవకులు, రాజమండ్రి రామకృష్ణ సుబాధివతి శ్రీనిత్యబోధానందస్వామి సభకు హాజరైనారు అన్నిప్రాంతముల నుండి దాదాపు 120 మంది శిక్షణ నిమిత్తం వచ్చారు ఆశ్రమపరిపాలన కర్త ఏ వీరబ్రహ్మంగారు శిక్షణ ఎందుకు ఏర్పాటు చేయవలసివచ్చిందీ వివరించారు

అధ్యక్షులు వివేకానందమూర్తి గారు ప్రసంగిస్తూ, ఆనందాశ్రమంవారు యీ శిక్షణ యేర్పాటు చేసినందుకు కృతజ్ఞత తెలిపారు

జిలాలో క్షామనివారణకు ప్రభుత్వంచేస్తున్న కృషిని వివరిస్తూ, యింతవరకు 211 గంజికేంద్రాలు యేర్పాటు చేయబడుచున్నవని, అవసరమైతే, మరి కొన్నింటిని యేర్పాటు చేసెదమని చెప్పారు బావుల త్రివ్వకానికి పైనిక సహాయం లభిస్తుందని వల్లడించారు

"ఇప్పుడు మన యిబ్బందిలో క్షామ బాధితులకు సహాయం చక్రమంగా అందేటట్లు చేయడమే ఈ కార్యక్రమానికి చక్కగా తోడ్పడేందుకే యీ శిక్షణ యేర్పాటు చేయబడింది కాళ్ళతింగా కరవునివారణకు ప్రజలు పూనుకోవాలి వ్యవసాయానికి ఎక్కువ అవకాశం లేనందున కుటీర పరిశ్రమలను, ముఖ్యంగా ఖద్దరు ఉత్పత్తిని అధికంచేయాలి" అని కలెక్టరుగారు విజ్ఞప్తిచేశారు

వెంకటచలపతిగారు మాట్లాడుతూ యీ కార్యక్రమమైనా ప్రజా సహకారంలేనిదే ఫలప్రదంగాదు ప్రతి పనికి ప్రభుత్వోద్యోగులపై ఆధారపడి వుండుట ఆశ్చే ప్రయోజనం ఉండదు యువకులలో గ్రామాభివృద్ధి ఆసక్తి ఉదయించాలి ప్రజలందరికీ వివరాలు కాలంలో ఆయాప్రాంతాలలోలభించే వస్తువులతో కుటీరపరిశ్రమలను ఏర్పాటుచేయాలి ముఖ్యంగా స్త్రీలు మాలు పడికడం నేర్చుకోవాలి" అని సూచించారు

గ్రామాభ్యుదయశాఖోద్యోగి వారాయణరాజుగారు హరిజనుల కష్టాలను, పిర్కా డెవలప్ మెంటువారు చేస్తున్న కృషిని వివరించారు వీరబ్రహ్మంగారి వందనాలతో సమావేశం ముగిసింది

మద్యాహ్నం ప్రధానాచార్యులు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు తరగతులను ప్రారంభిస్తూ జిల్లా లో, శిక్షితులు చేయవలసిన పనులను వివరించారు రావుల మునిరెడ్డిగారు కాశ్వతి క్షామనివారణకు కావలసిన కాలవలు మరమ్మతు చేయించాలని అన్నారు అసిస్టెంటు ఇంజనీరుగారు జిల్లాలో జరుగుచున్న రోడ్డు పనులను గురించి తెలిపారు స్వ వి

రాజంపేట తాలూకాలో కలరా

కడప ఏప్రిల్, 3: రాజంపేట తాలూకాలో కలరా వ్యాధి యింకా ఉధృతంగానే ఉన్నది మార్చి 29 తేదీలో అంతిమైన వారంలో 46 గురికి వ్యాధిసోకింది అందులో 12 గురు మరణించారు ఈతాలూకాలో వ్యాధి పొడసూపినది లగాయితూ 90 మందికి సోకింది అందులో 48 మరణించారు ఈవ్యాధి మొత్తం 7 గ్రామాలలోవున్నట్లు తెలుసున్నది ఇంతవరకు 5557 మందికి కలరా ఇంజక్షన్ యిచ్చారు బద్వేలు సిద్దవటం, రాజంపేట తాలూకాలు మినహా జిల్లా అంతటా మరుగుచి కూడా ప్రబలంగా ఉన్నట్లు తెలుస్తుంది

రాష్ట్రంలో కలరా నిరోధం

గడచిన వారంలో, రాష్ట్రమంతటా, కలరా వ్యాధి త్వరితగతిని తిగ్గుముఖం పట్టింది ఫిబ్రవరి 28 వ తేదీనే అంతిమైనవారంలో ఈవ్యాధి బాగా ఉధృతంగా ఉంది ఆవారంలో 561 మందికి కలరా తగిలింది 272 మంది చనిపోయారు మరి అతరువాత వ్యాధి క్రమంగా తగ్గుముఖం పట్టింది మార్చి 22 వ తేదీలో అంతిమైన వారంలో రాష్ట్రం మొత్తంమీద ఈవ్యాధి 144 మందికి తగిలగా 74 మంది చనిపోయారు పశాలంలో ప్రజారోగ్యశాఖ ప్రత్యేకమైన నివారణ చర్యలు తీసుకోవడమే ఈ తగ్గుదలకు కారణం దీనితోడు ప్రత్యేక సిబ్బంది వ్యాధి తగిలే ప్రాంతాలలో తగిన నివారణ చర్యలు తీసుకోవడం మూలంగాను, మంచినీటి ఆధారాలల్లో క్లోరిన్ మందు కలపడం మూలంగాను, ప్రజలకు టీకాలు వేయడం మూలంగాను ఈవ్యాధి అదుపులోకి తీసుకురాబడింది

విజయవాడ, మార్చి 30 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సేవాదళ్, రాష్ట్ర జిల్లా ఆఫీసర్ల సంయుక్త సమావేశం, పశాలేని తిమ్మేశ్వర్రావుగారి అధ్యక్షతను జరిగింది ఆర్గనైజరు సత్యనారాయణ రెడ్డిగారు నివేదిక చదివారు వీరభద్రయ్య, మాచయ్యగారులు రాష్ట్రంలో మిగిలిన పంటకే నిరర్థకమైందనవసిన కార్యక్రమాలు కలంచారు తిమ్మేశ్వర్రావుగారు కాయలసీమ కరువు నివారణకు కూడా సహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

తూర్పు కృష్ణా యువజన కాంగ్రెసు

రాయలసీమ క్షామనివారణ కృషికి సహకారం ఏర్పాటు

బందరు, ఏప్రిల్ 3 తూర్పుకృష్ణా యువజన కాంగ్రెసు కార్యవర్గ సభ నిన్న మండలి కృష్ణారావుగారి అధ్యక్షతను జరిగింది అధ్యక్షుడు చిత్తూరులో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గముతో జరిపిన సంభాషణలను గురించి తెలియజేశారు ప్రస్తుత క్షామపరిస్థితులను గురించి మద్రాసు లెజిస్లేటివ్ కాంగ్రెసుపార్టీ నాయకత్వాన్ని స్వీకరించినందులకు సి రాజగోపాలాచారిగారిని సభవారు అభినందించారు

రాయలసీమ క్షామనివారణ కృషిలో యితోధిక సహాయం చేయాలని, యువకులు, విద్యార్థులు ఎక్కువమంది క్షామపీడిత ప్రాంతములలో సహాయపడుటకు బట్టలుకు నిద్దరం కావాలని విజ్ఞప్తి చేస్తూనూ, జిలాయువజన కాంగ్రెసు తరఫున మండలి కృష్ణారావు (అధ్యక్షుడు), పిచ్చుక సాంబశివరావు, సూరపనేని శేషగిరిరావు ఉపాధ్యక్షులు, వాయుడు భాగేశ్వరరావు, కె వి సూర్యనారాయణరావు కార్యదర్శులు కోలపల్లి కృష్ణమూర్తి, తిమ్మాబత్తుల లక్ష్మీనరసయ్య, సూరాబత్తుల వీరవెంకట్రావు, విన్నకోట రామలింగం, పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డి, యర్రంశెట్టి కృష్ణమూర్తి, తాళ్ళపల్లి కృష్ణమూర్తి, సిద్ధినేని వెంకటసుబ్బారావు, తుమ్మల వెంకటకృష్ణారావు, కాళ్ళపలి అచ్యుతరామయ్య, కోగంటి అంకినీడు, పోతరాజు కోటివాచలపతిరావు, కొలిపాక వీరభద్రరావు సభ్యులుగా ఒక సంఘము నేర్పాటు చేశారు.

తూర్పుకృష్ణా కాంగ్రెసును బలపరిచైన సంస్థగా రూపొందించుటకూ రైతుకూలీ, యువజన, విద్యార్థి సేవకులను సమీకరించి ఒకపక్షం కోరాలు రాజకీయవిజ్ఞానాన్ని, కాంగ్రెసు కార్యక్రమనిర్వహణను, సేవాదళశిక్షణను, యిచ్చుటకూ జిల్లాకాంగ్రెసు సేవకుల శిక్షణశిబిరాన్ని పెడుపుటకు నిశ్చయించి మండలి వెంకటకృష్ణారావు, పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డి, పిచ్చుక సాంబశివరావు, విన్నకోట రామలింగం చలపాని రఘునాథరావు, సూరపనేని శేషగిరిరావు కోలపల్లి కృష్ణమూర్తి, మట్టి వెంకటేశ్వరరెడ్డిగార్లతో శిబిర నిర్వాహణకమిటీ ఏర్పరచారు పాఠశాల ప్రిన్సిపాల్ గా కొడాలి ఆంజనేయులు గారిని నిర్వాహణాధికారిగా విన్నకోట రామలింగంగారినీ కోరుటకు తీర్మానించారు

పరిగా పనిచేయని తాలూకా, పట్టణ యువజనసంఘాలను సమావేశపరిచి, పునర్నిర్మాణము చేయవలసి వచ్చినదిగా ఆయాకమిటీల కార్యదర్శులను కోరడం, తిరిగి వర్తకులు తీసుకోనుటకు అధ్యక్షునికి అధికారమివ్వబడెను

తెనాలి వైశ్యహాస్టలు వార్షికోత్సవం

తెనాలి, మార్చి 31 చుండూరు వారి ధర్మసత్రపు వైశ్యహాస్టలు ప్రథమ వార్షికోత్సవము మార్చి 27 వ తేదీ సాయంకాలం 5 గం లకు సహకార శిరోమణి శ్రీ కొమ్మూరు కాశీ విశ్వనాథశెట్టిగారి అధ్యక్షతను జరిగినది శ్రీ కొల్లా కాశీవిశ్వనాథంగారు సభను ప్రారంభించారు మేనేజింగు ట్రస్టీ గారైన శ్రీ చుండూరు కామయ్య శెట్టిగారు వార్షికనివేదికను చదివారు హాస్టలు అభివృద్ధినిగురించి పలువురు మాట్లాడారు అల్పాహారవిందు జరిగినది రాత్రికి శ్రీ కసుసు హరనాథ బాబాగారి దివ్యచరిత్రను గురించి ఉపన్యాసములు జరిగినవి (స్వ వి)

నెల్లూరు హరిజనబాలికల హాస్టలు వార్షికోత్సవం

నెల్లూరు, ఏప్రిల్ 3: స్థానిక హరిజన బాలికల హాస్టలు 13 వ వార్షికోత్సవము జిలా కలెక్టరు సి ఏ రామకృష్ణగారి అధ్యక్షతను జరిగింది ప్రార్థనా సంగీతము అల్లాడి అన్నపూర్ణమ్మగారు పాడినారు నివేదిక చదివారు హాస్టలులో 81 మంది బాలికలు యున్నారనీ, వీరి పోషణకు రూ 12825/- లు ఖర్చు అయినదనీ, గవర్నమెంటు గ్రాంటు రూ 11,580/-, గాంధి స్మారకనిధి వారు రూ 1175/- లు, అల్లాడి రాజ్యలక్ష్మిగారు రూ 70/-, జి రామచంద్ర రెడ్డి గారు రూ 1000/- లు, కినిమూపార్ జి వరలక్ష్మి రూ 500/- లు, తమవిధముగా అనేకులు, వితరణములు యిచ్చిరని చెప్పారు బాలికలకు కుట్టుపనులు, చేతిపనులు నేర్పించిరని, కోట సుబ్రహ్మణ్యంగారు భరతనాట్యం నేర్పారనీ, రేపిపాడు తిర్వాతి హరిజన బాలికలు భరతనాట్యము ప్రదర్శించారు సభాధ్యక్షుడు అల్లాడి అన్నపూర్ణమ్మగారి పేరను, బాలికలభరతనాట్యమును కొనియాడారు సినిమాస్టార్ జి వరలక్ష్మిగారు ఆటపోటీలలో ఉత్తీర్ణులైన బాలికలకు బహుమతులు పంచిపెట్టారు (స్వ వి)

ఈ 18 న తిరుమలకు మద్రాసు గవర్నరు రాక

తిరుపతి, ఏప్రిల్ 3 మద్రాసు గవర్నరుగారు శ్రీ ప్రకాశ్ గారు చిత్తూరు జిల్లా తమిళ ప్రాంతాలలో పర్యటన పూర్తికాగానే ఈనెల 18 వ తేదీన తిరుమలకు వచ్చెదరు (స్వ వి)

కర్నూలు స్కూళ్లలో ఫీజు హెచ్చింపు

సివిక్ అసోసియేషన్‌వారి నిరసన తీర్మానం

కర్నూలు, మార్చి 18 ఈ మున్సిపాలిటీవారు తమ అధీనములోనున్న కర్నూలు మున్సిపల్ హైస్కూలు, మున్సిపల్ మిడిల్ స్కూళ్ళలో రాబోవు సంవత్సరమునుండి విద్యార్థుల జీతాలు హెచ్చించవలెనని చేసిన తీర్మానమునకు అనుమతి తెలుపుటకై కర్నూలు టవున్ సివిక్ అసోసియేషన్ వారు బస్సుస్టాండులో జి శ్రీ గిరి రావుగారి అధ్యక్షతను బహిరంగసభ యేర్పాటుచేసిరి

కర్నూలు సోషలిస్టు నాయకుడు టి శ్రీ ఆర్ శర్మగారు మున్సిపాలిటీవారి చర్యను ఖండించుచు మాట్లాడిరి తరువాత కొంతమంది కమ్యూనిస్టు భావాలుగలవారు మాట్లాడినవారిలో అధ్యక్షుడు, తాను మాట్లాడిన తరువాత వారు మాట్లాడినచ్చు నని తెలిపి సభవారి చుందర రెండు తీర్మానములు ప్రవేశపెట్టిరి ఒకటి మున్సిపాలిటీవారు తాము చేసిన తీర్మానము ఉపసంహరించుకోవలెనియనీ, రెండవది కార్యదర్శి యీ విషయమై తగు చర్య తీసుకోవలెనని సభవారు యీ రెండింటిని ఏకగ్రీవముగా ఆమోదించిరి

అటు తరువాత అనుకొన్న ప్రకారం యెవ్వరు మాట్లాడెందుకు సమావేశము ముగిసెను

అనకాపల్లిలో పన్నుల హెచ్చింపు

అనకాపల్లి, మార్చి 31 ఈ పురపాలకసంఘం ఈ యేడు జనరల్ రేటిజన్ పేరతో పన్నులు విపరీతంగా పెంచివేశారు ప్రజలలో అందోళన హెచ్చినది యిదివరకే నీటి కుళాయిలు పన్ను విధించి కుళాయిలు లేకపోయినా పన్నులు చెల్లించవలసి వస్తున్నారు డ్రెయినేజీ పన్నులేదు ప్రజాసౌకర్యాలు ఏమీ ఎక్కువకాకపోయినా పన్నులు ఎక్కువ అవటం ప్రజలలో నిరసనకలిగిస్తోంది (స్వ వి)

జగ్గయ్యపేటలో దొంగతనాలు

జగ్గయ్యపేట, మార్చి 30 ఈవారములో ఎబీ మేనేజరీటు గారింటి పక్కవగల కాచిరాజు హనుమంతరావు, డాకరు శోభనాద్రి, తిరువగిరి పిచ్చయాచార్యులు చిలకొచిన పాపకాలు, పాలి లక్ష్మీకాంతం, శ్రీ మన్నారాయణ, బసయిరాల యింటిలో దొంగతనములు జరిగి సుమారు రు 2000 కిమ్మత్తుచేసే బంగారం వస్తువులు, రొక్కం రు 100/-లు సుమారు రు500/-ల ఖరీదు వస్త్రములు పోయినవి తిహశీల్దారుగారి యింటిపక్క మొదలైన చోట్ల రాత్రి 8 గంటలకే దొంగతనాలు జరిగినవి మూడాకబళానికి వచ్చినట్టు వచ్చి కొట్టులలోనుట మొదలగు దురంతములను చూచి ప్రజలు చాలా భీతామము చెందుచున్నారు

యీ గ్రామములో పోలీసు కొమరబండ, ముప్పాళ్ళ వగయిరా గ్రామాలలో కూడా చాలాపెద్ద మొత్తములు పోయినట్లు తెలియుచున్నది స్వ వి

హిందూపురం తాలూకా రైతుసంఘ స్థానం

హిందూపురం, మార్చి 31: ఈ తాలూకా రైతుసంఘ ప్రథమ సమావేశం పాలసముద్రములో 28 వ తేదీ యస్ కర్మ అప్పాస్వామి జరిగెను బి యస్ కర్మ - అధ్యక్షుడు, బి కె ప్రసాదు-ప్రధానకార్యదర్శి, పి నారాయణరెడ్డి-సహాయకార్యదర్శిగ కార్యవర్గము నెన్నుకొనిరి

రాబోవు ఎమర్జెన్సీ సమావేశంలో, అధ్యక్షుని అభిప్రాయ సారముగా తీక్ష్ణ అరుగురు సభ్యులను చేర్చుకోబడు నట్లున్నది-రాబోవు సమావేశం గోరంట్లలో ఏప్రిల్ నెల 14 వ తారీకున సోమవారము 4 గంటలకు జరుగునట్లును తీర్మానించడమయినది

తణుకు మార్కెటింగ్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

తణుకు, ఏప్రిల్ 3: స్థానిక మార్కెటింగు కో ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం గమని వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను మార్చి 31 వ జరిగినది 1951-52 సం॥ కు రు 15961/- నికరలాభము వచ్చినది 6½% డివిడెండు డిక్లేరు చేశారు రిజర్వునిధి డివిడెండు పోను కౌమన్‌గుడ్ ఫండ్‌కు రు 11000/- లున్నూ నిధిలోనుండుకు రు 5000/- లున్నూ కేటాయించారు

మార్కెటింగు సొసైటీకి తనకు కార్యకర్తల్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ముప్పూడి మారిశ్చంద్ర ప్రభుగారు అధ్యక్షులు, గమని వెంకటేశ్వర్లుగారు ఉపాధ్యక్షులు కొమరగొండ చిన అన్నప్ప, బస్వా సత్యనారాయణ, పెనుమర్తి వెంకట్రావు పల్లే పల్లి సత్యనారాయణ యిందుమూరి గోపాలరాజాగార్లు వీరంతా గత సంవత్సరం పాలకవర్గంలో వున్నవారే

అనంతరం సొసైటి కార్యదర్శి అజ్జరపు సుబ్బారావుగారు ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను ఆమోదించారు అధ్యక్షుడు కార్యదర్శి కృషిని అభినందిస్తు తీర్మానించారు కార్యదర్శి చిన్నదిగా టలతో సభ ముగిసింది. (స్వ వి)

కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడితే చేసేపని

తణుకులో పుచ్చలపల్లి సుందరయ్యగారి ప్రసంగం

తణుకు, ఏప్రిల్ 4: పుచ్చలపల్లి సుందరయ్యగారు నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు తణుకు పెనుగొండ రోడు మొగలో షుమారు 500 వాలంటీరు బాలురుతీరి తమ నాయకునకు "గార్డు ఆఫ్ ఆనర్" యిచ్చారు అచ్చటినుండి సుందరయ్యగారిని బాపులేని కాలులో ఊరేగిస్తూ ప్రత్యేకంగా టౌను హాలు మైదానంలో తాలూకా కమ్యూనిస్టు ప్రముఖులు పోలీసు కాల్పుల్లో మరణించిన కలిదిండి సూర్యనారాయణ పేర నిర్మించిన వేదికవద్దకు తోడ్కొని వచ్చారు ఆ వేదిక కార్మికసంస్థలు కమ్యూనిస్టు పార్టీలతరఫున సుందరయ్యగారికి పూలమాలలు వేశారు సభకు దాట్ల సూర్యనారాయణ రాజుగారిని అధ్యక్షతకు వహించవలసిందిగా బంకా సత్యనారాయణగారు ప్రతిపాదించిన అనంతరం అధ్యక్షుడు సుందరయ్యగారిని సభకు పరిచయంచేశారు సుందరయ్యగారు తెలంగాణాలో ఉద్యమపుట్టలను వివరించి, ఇటీవలి ఎన్నికలలో మద్రాసు రాష్ట్రంలోనూ, తెలంగాణాలోనూ సూటికి 65 మంది కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు చెప్పారనీ, మద్రాసురాష్ట్రంలో 168 మంది శాసనసభ్యులుగల యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంటు నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులుగారు ప్రభుత్వాన్ని ఏర్పరుస్తామని గవర్నరుకు తెలియచేసినా కాంగ్రెసు గవర్నర్ శ్రీ ప్రకాశ్ రాజాజీని లెజిస్లేటివ్ కౌన్సిలుకి నామినేటుచేయడంద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యనివ్వకుండా ప్రజాభిప్రాయాన్ని త్రోసిరాజనడమే కాక రాజ్యాంగ విరుద్ధం కూడా నన్నారు

తెలుగు ప్రాంతాన్ని విడదీసివుంటే కమ్యూనిస్టుపార్టీ ఇతర ప్రజాతంత్ర పార్టీల సహాయంతో ఇండియాలో ప్రప్రథమంగా ప్రజాప్రభుత్వాన్ని ఏర్పరచివుండేది మాతోకూడ ప్రజాతంత్ర ప్రభుత్వం అధికారంలో వస్తే వెంటనే కూలీలకు కూలీ పెంచి కౌలుదార్లకు రక్షణయిస్తుంది ఎక్స్‌క్యూటివ్ ఆర్డరుద్వారా తాత్కాలికంగా దుణాలను రద్దు చేసి మామూలోరియం ప్రకటిస్తుంది చిన్న ఉద్యోగులకు ఉపాధ్యాయులకు, ఎస్ జి పోలకు హెచ్చు జీతాలు ఎక్జిక్యుటివ్ ఆర్డరు ద్వారా వెంటనే అమలు పెడ్తుంది ప్రజల పోలీసుల సహకారంద్వారా దొంగనిల్వలను బయటపెటి కంట్రోలు ధరలకు అమ్మించి బ్లాక్‌మార్కెట్‌ను నిర్మూలిస్తుంది పెద్దఉద్యోగుల జీతాలను తగ్గిస్తుంది చిన్న చిన్న నీటిపారుదల స్కీములను చిన్న ప్రాజెక్టులను వెంటనే ప్రారంభిస్తుంది పెద్ద ప్రాజెక్టులను మొదలు చెస్తుంది ప్రజల తక్షణావసరాలను ఎక్జిక్యుటివ్ ఆర్డరుద్వారా పరిష్కరిస్తుంది

"అయితే యు డి యఫ్ స్కీము మంచిదేకాని దీనికి ఇది అమలుజరుపుటకు డబ్బెక్కడిదని కాంగ్రెసువారు అంటున్నారు నిజమే యునైటెడ్ ఫ్రంట్‌కు ప్రభుత్వ అవకాశాలిచ్చి ఎట్లా అమలు జరుపుతుందో చూపిస్తాడా? అమలు జరుపలేకపోతే ఆ ప్రభుత్వం అప్పుడే పడిపోతుందికదా? కాని కమ్యూనిస్టులతో కూడిన ప్రజాతంత్ర శక్తుల ప్రభుత్వం ఒకరోజు అమలులోకి వచ్చినా భూస్వాముల ధనికుల ప్రయోజనాలకు దెబ్బఅనే భయంతో మెజారిటీ లేకపోయినా కృత్రిమ పద్ధతులద్వారా కాంగ్రెసు అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ఆంధ్రరాష్ట్ర స్థాపనకు 32 లో వ్యతిరేకించిన వ్యక్తే నేడు ముఖ్యమంత్రిగా వస్తున్న సంగతి మరువరాదు వెంటనే తెలుగుజిల్లాలలో రాష్ట్రాని విడతీసేదానికి నిరసనతీర్మానం దోళన హెచ్చించాలి అని సుందరయ్యగారన్నారు, తెలుగుదేశంలో భాగమైన రాయలసీమను దుర్భరక్షామానికి గురిచేసిన నేరం కాంగ్రెసు ప్రభుత్వానిదే నన్నారు దేశంమీద విదేశదాడి భయం లేనప్పుడు 200 కోట్ల రూపాయిలు దేశరక్షణకు యెంగుకు కేటాయించాలో తినకు అర్థంకావడంలేదనీ, రాయలసీమ పేద గురువక్షామానికి గురికావాలంటే 200 కోట్లు అవసరంగా వుండడం అక్రమం అనీ అన్నారు

నిజాంరాష్ట్రానికి ఆంధ్రరాష్ట్రంకాని మూసివేయడాన్ని కాంగ్రెసు నాయకులు నెహ్రూతో చెప్పినప్పటికీ వారు తెలుసుకు మద్రాసు మెయిల్లో పేరుతీసుకుండా ఒక పెద్దమనిషి నిజాంరాష్ట్రానికి, ఆంధ్రరాష్ట్రంకాని విడతీస్తే కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడుతుంది అందువల్ల మూసు రాష్ట్రంఏర్పడుతుంది వ్రాశారు ఈ పెద్దల దురాశ్యకుట్రలను బట్టబయలుచేసి రాష్ట్రాన్ని పాధించితీరుతాం కడపు కాటకాలకు స్వస్తిచెప్తాం అని ముగిస్తు రాయలసీమ పహారాయికి గ్రామ గ్రామాన అయిక్య సంఘాలు ఏర్పడి ధాన్యం బియ్యం డబ్బు గుడ్డలు వసూలు చెయ్యాలని పార్టీసంఘాలకు ఆదేశించారు ఆ పథకాలో ఒక చర్మకారుడు తయారుచేసిన జోడు బాటకు పెట్టగా రు 10లు వచ్చింది పథకాలో మొత్తం రు 75/-లు వసూలైంది (స్వ వి)

కమ్యూనిస్టు యువజన వర్కర్ల ఎన్నిక

నిమ్మగడ్డ సత్యనారాయణగారిఅధ్యక్షతను బందరు పట్టణ కమ్యూనిస్టు యువజన వర్కర్ల సమావేశము మార్చి 30 వ జరిగెను యలమంచిలి కృష్ణారావు ఆటూరి పూర్ణచంద్రరావుగార్లు మాట్లాడుచూ, చాలా సంవత్సరాల నుండి ప్రభుత్వ నిర్బంధాలకు గురియై ప్రస్తుతము ప్రజాసేవ చేయగలిగినస్థితికి తిరిగి యువజనులు వచ్చియుండుటచే, వారందరు యువజన సంఘాలను పునర్నిర్మించాలన్నారు బందరు పట్టణ కమ్యూనిస్టు యువజన సంఘానికి నిమ్మగడ్డ సత్యనారాయణ అధ్యక్షులు గను, కీపాల బంగ్రిశెట్టిరావు కార్యదర్శిగను యింకా 9 మంది సభ్యులతో ఎన్నికలు చేయబడెను (స్వ వి)

మద్యనిషేధశాఖ ఉద్యోగులపై దౌర్జన్యం

గ్రామమునసబుతో సహా 21 మంది అరెస్టు

రాయదుర్గం, ఏప్రిల్ 3 కళేపల్లి గ్రామంలో మార్చి 28 వ కళేకాల్ ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరు కొండయ్యగారిపైనా, గార్డులపైనా దౌర్జన్యం జరిగినట్లు తెలిసింది

ప్రొహిబిషన్ సిబ్బంది ఆవూళ్ళో నుగ్గురు త్రాగుబోతులను అరెసుచేసి గ్రామచావడివద్దకు తీసుకువస్తుండగా, రాడీ మూకలు చుట్టుముట్టి రాళ్ళదాడి ప్రారంభించారనీ, అల్లరుకు సిబ్బందిని కొట్టి ముగురినీ విడిపించుకు పోయారనీ తెలిసింది గ్రామమునసబు శేషారెడ్డి గారికి ఈ విషయం తెలుపబోగా వారు కూడా రాడీమూకలకు మద్దత్తు యిచ్చినట్లు ఆరోపింపబడింది

ఈ వార్త అందిన వెంటనే రాయదుర్గం సర్కిల్ ఇన్‌స్పెక్టరు యం తిరణ్ణ, బళ్ళారి డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసర్ పెరల్ గార్లు బృందముతోనూ కళేకల్ పోలీసువారితో కళేపల్లి గ్రామమునకు శేషారెడ్డి ఇంకా 20 మందిని అరెస్టుచేసి రాయదుర్గం సబ్ జైలుకు తీసుకు వచ్చారు స్వ వి

మద్యనిషేధోల్లంఘన నేరాలకు శిక్షలు

జగయ్యపేట, ఏప్రి 2: స్థానిక మేజస్ట్రేటుగారు పూరా దగరవుండుకున్న నేరానికి మరెలగు సర్వడు, మూరెం రాముడు, కె వెంకడులక

మద్రాసు క్రాఫ్ట్‌లో
4—4—52 శుక్రవారమునుండి
పవిత్రమైన కుంకుమ
ప్రతిదినం 3 ఆటలు 3, 6, 9-30
11-4-52 నుండి కుమారి

ఆలిండియా క్యారమ్
టోర్నమెంట్సు
(కరీంనగర్ జిల్లా)
దరఖాస్తు ఆఖరు తేది 19-4-52
ప్రారంభము 29-4-52
యస్. బలవంతరావు, కార్యదర్శి

కావలెను

మద్రాసు-సిటీలో వ్యాపార
స్థలములలో కట్టడములు లేక స్థలములు బంటు కొనుటకు కావలసిన వారి కొరకు ఆయుత నుండి (శాశ్వతం ఉండేటట్లు విడిపించుకొనవచ్చును) ఆస్తి అక్కరలేదు. ఆస్తులు కలవారు రు 200/-లపైనను రు 500/-లలోపునను అద్దె వచ్చేటైతే ఉండవలెను కాస్తు వం 5/687, C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు-1 కి వ్రాయండి

అబలసుధ

స్త్రీల తనుమ వ్యాధులు అకాల ఋతువు, ఋతుబద్ధము ఋతుకూట ఓడలనొప్పులు తలనొప్పి, గుండెదడ కాళ్ల లాగుట మనస్తిమితము లేకపోవుట నిద్రవట్టకుండుట పరుగుమనొప్పులు బలహీనత మలబద్ధము పిల్లలకు మొదలగు హరించును. సీసా రు 3/- వి పి అ 0-14-0
ఇండియన్ మెడికల్ హౌస్,
లక్ష్మీ టాకీసు రోడు - విజయవాడ 2

దక్షిణ రైల్వే.

దక్షిణ రైల్వే బ్రాడ్ గేజ్

మీది తెజవాడ, రాయపురం జిల్లాలోను, మీటర్ గేజిమీది గుంతకల్లు, హుబ్లిజిల్లాలలోను 1952 మే 1 మంచి డిశంబరు 31 వరకు 8 నెలలకాలము కాలిపోయిన రాత్రుని బొగ్గుముక్కలు ఏరిపెట్టుటకు, బూడిద ఎత్తివేయుటకు షెడ్డుపద్ధ లోకో యార్డులు శుభ్రపరచుటకును, ట్రాఫిక్ యార్డులోను, ట్రాఫిక్ యార్డులోని నీటిగోతుల (Water column pits)లోను కాలిపోయిన రాత్రుని బొగ్గుముక్కలను 24 గంటలలో ఏరిపెట్టుటకును టెండర్లు కోరబడుచున్నవి

½ అంగుళం, అంతకుపైన పైజాగల ఈ బొగ్గు ముక్కలు రైల్వే వారికి చెందును అంగుళముకు అక్కువ పైజా ముక్కలు కంట్రాక్టరుకు చెందును కంట్రాక్టరు కరంటాపు కాలము వరకు టెండరు ఇచ్చియున్న మొత్తము అడ్వాన్సుగ చెల్లించి వారిని తీసికొనవచ్చును ఈ పనులు బదులే తోడు కంట్రాక్టరు కాలిపోయిన రాత్రి బొగ్గు ముక్కలు ఏరుటకును, లోకో యార్డులు శుభ్రము చేయుటకు, బూడిద ఎత్తివేయుటకు తన స్వంత కూలీలను పెట్టుకొనవలసియుండును

పెద్దు	ఆఫీసర్ ఇన్-ఛార్జి
భీమవరం-	డిస్ట్రిక్టు మెకానికల్ ఇంజనీరు, దక్షిణ రైల్వే, తెజవాడ
తేజేశుంట	డిస్ట్రిక్టు మెకానికల్
పందలూరు	ఇంజనీరు, దక్షిణ
వాలాజా రోడ్డు	రైల్వే, రాయపురం
దొనకొండ	
పంద్యాల	
గుంతకల్లు	
కాజీపేట్లలోకో	డిస్ట్రిక్టు మెకానికల్
షెడ్డు, మీటర్	ఇంజనీరు, దక్షిణ
గేజ్ ట్రాఫిక్	రైల్వే, గుంతకల్లు
యార్డు	
ధర్మపురం	
హిందూపూర్	
గడగ్	
తెల్లి	డిస్ట్రిక్టు మెకానికల్
హుబ్లీ	ఇంజనీరు దక్షిణ
లోండి	రైల్వే, హుబ్లి
కొరగోల్	
కాలిచర్	

2 లోగడ అనుభవము ముఖ్యముగ కావలెను

3 పెట్టు 1-4 రు 2/-ల చొప్పున (ఈ సొమ్ము వాపసు చేయబడదు) చెల్లించి 1952 ఏప్రిల్ 14 పగలు 12 గంటలవరకు ఆఫీసర్-ఇన్-ఛార్జి పద్ద టెండరు, అగ్రిమెంటు ఫారములు పొందవచ్చును

4 ఆఫీసర్ ఇన్-ఛార్జికి 1952 ఏప్రిల్ 14 పగలు 12 గంటలవరకు టెండరుదారులనుండి టెండరు డిపాజిట్టు మొత్తము తీసుకొనబడును

5 టెండర్లు 1952 ఏప్రిల్ 15 పగలు 12 గంటలకు మించకుండ ఆఫీసరు-ఇన్-ఛార్జివద్ద దాఖలు చేయబడవలెను

6 టెండరుదారులు, టెండరు ఫారములో ఇవ్వబడిన నమూనా ప్రకారము, రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు ఒరిజినలులో దాఖలు చేయవలెను

ఎస్ ఆర్ శర్మ
చీఫ్ అపరేటింగ్ సూపరింటెండెంటు,
31-3-52 మదరాసు.

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street Madras.

క్రీడా రంగం

ఆగాఖాన్ హాకీ టూర్నమెంటు

బొంబాయి, ఏప్రిల్ 5 ఆగాఖాన్ హాకీ టూర్నమెంటులో నేటిసాయంకాలం కలకత్తా పంజాబ్ స్పోర్ట్స్ క్లబ్జట్టు గ్వాలియర్ పోలీసును ఓడించి క్వార్టర్ ఫైనల్‌లో ప్రవేశించాయి స్కోరు 3-1

నేటిసాయంకాలం కలకత్తా కస్టం 5కు, పశ్చిమరైల్వే జట్టుకు జరిగిన మూడవకాండు ఆట డ్రాఅయినది ఏ పక్షమూ ఎవరు గోలు చేయలేదు

సిటీఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, ఏప్రిల్ 6: గత సాయంకాలం ఎస్ బి. ఎ ఎ గ్రౌండ్సులో జరిగిన జట్లపోలీకర ఫుట్‌బాల్ టూర్నమెంటు ఆటలో గ్రాంట్ మెడిసన్స్ జట్టు డైవమోన్ జట్టు ఓడించారు గ్రాంట్ మెడిసన్స్ 3 గోల్సు చేశారు డైవమోన్ గోలు చేయలేదు

వెయిట్ లిఫ్టింగ్ పోటీ

కలకత్తా, ఏప్రిల్ 5: కాగ్ బజార్ జిమ్నేషియం యూజమాన్యం క్రింద 28 వ వార్షిక కాశీంద్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఏప్రిల్ 26, 27 తేదులలో ఇక్కడ జరుగుతవి

ఇండియా క్రికెట్ జట్టు

కలకత్తా, ఏప్రిల్ 5 ఈ పేపరిలో ఇంగ్లండులో పర్యటించనున్న ఇండియా క్రికెట్ జట్టు ఏప్రిల్ 22 సాయంకాలం 8 గంటలకు కలకత్తానుండి ప్రత్యేకవిమానంలో ఇంగ్లండుకు బయలు దేరతారని ఆ జట్టు మేనేజరు శ్రీ పంకజ్ రాయ్ పత్రికా విలేకరులకు ప్రకటించారు

సిటీ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, ఏప్రిల్ 6: ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు సెమి ఫైనలులో గత సాయంకాలం ఎస్ యం సి గ్రౌండ్సులో జరిగిన ఆటలో కోయంబుత్తూరు ఓ టై ఎస్ సంఘం జట్టు మిలర్వాక్లబ్ మీద ఓడించారు ఫైనల్‌లో కోయంబుత్తూరు జట్టుకు, మధురజిల్లా ఫుట్‌బాల్ సంఘం జట్టుకు ఆదివారం సాయంకాలం ఆట జరుగుతుంది నిన్నటి ఆటలో కోయంబుత్తూరు జట్టు 2 గోల్సు, మిలర్వా జట్టు ఒకగోలు చేశారు

ఆంధ్ర విజ్ఞాన సమితి ఆటల పోటీలు

మద్రాసు, ఏప్రిలు 5 రాయపేటలోని ఆంధ్ర విజ్ఞానసమితి భవనంలో ఈనెల 10 వ తేదీ నుండి టేబుల్ టెన్నిస్, చదరంగం, కారమ్సు ఆటల పోటీలు జరుగుతవి పక్షులు కావి వారు కూడా పాలొనవచ్చు

రేడియో

ఏప్రిల్ 8 మంగళవారం

విజయవాడ

ఉ 7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (బి) వరకు 7 30 మద్రాసు వరకు 8 అంగమువార్తలు
మం 1 మద్రాసు (బి) వరకు 1 30 మద్రాసు (ఎ) వరకు 1 40 హిందీలో వార్తలు 1 50 తెలుగువార్తలు 4 ఏప్రిలవాణి (రి)
సా 5 30 వి యశోదాదేవి 5-50 వి శ్రీరామమూర్తి వయోలిన్ 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణం 6-20 గీతమంజరి 6 30 గ్రామసుల కార్యక్రమం ప్రభోదగీతం విశేషాలు వ్యవసాయ సమస్యలు దరలు ప్రకటనలు 7 తెలుగువార్తలు 7 15 గ్రామసుల కార్యక్రమం 7 30 సంగీత కచేరి 7 45 విశ్రాంతి (రూపకం) రచన: పాలగుమ్మి పద్మరాజు కీ వి యశోదాదేవి (గాత్రం) 8 50 వి శ్రీరామమూర్తి వయోలిన్ 9 అంగ్లమున వార్తలు 9-15 కుటుంబ నియమనం (స్టాటింగ్)

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము 7-15 తమిళమున వార్తలు 7-30 వి వి వెంకటయ్యర్ (గాత్రం) 8 అంగ్లమున వార్తలు
మం 12 30 వరకక్కంచేరి రామభాగవతార్ 1 మహిళామండలి వసంత మోహిని (పాట) ఒకరు చేప్పనబడువేస్తే కావుంచు చేసినది (ప్రసంగం) వాద్యసంగీతం ఆనే ఇవి అన్నీ: హారతి 1 30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 పిల్లల సంగీతము (రి) 2 తమిళమున వార్తలు 2 10 హిందీపాటలు (తమిళం) 2-30 సంగీతము 4 మద్రాసు (బి) వరకు 4 30 పాశ్చాత్య సంగీతము
సా 5-30 పుదుకోట్టై కీ తమిళం వి వయోలిన్ 6 అంగ్లమున వార్తలు 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వార్తలు (అంగ్లం) 6-20 కీ వి కృష్ణన్ (గాత్రం) 7 గీతమంజరి (రి) 7 15 తమిళమున వార్తలు 7-30 వాణకోయిల్ (వ్యాయోగము) (ప్రసంగం) 7 45 కుమార మణి అయ్యర్ (గాత్రం) 9 అంగ్లమున వార్తలు 9 15 హిందీపాటలు 9 30 మద్రాసు (బి) వరకు 10 వాద్యసంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ 7 తెలుగువార్తలు 7-15 ఉదయగానము (రి) 7-30 మద్రాసు (ఎ) వరకు
మం 12 కార్నిటకల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరకు 1 గీతమంజరి (రి) 1 30 అంగ్లమున వార్తలు 1 40 పిల్లల కు గీతము (రి) 1 50 తెలుగువార్తలు 2 పొరంగి నిలయ విద్యార్థులు 2-10 హిందీపాటలు 2 30 మద్రాసు (ఎ) వరకు 4 అరణి వి కదరాంబాల్ 4 30 మద్రాసు (ఎ) వరకు
సాం 5 30 మద్రాసు (ఎ) వరకు 6-20 సాయంసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగువార్తలు 7-15 గ్రామసుల కార్యక్రమం తుర్రిదియాగ్రత (రూపకం) 7-30 నాటక కీర్తనలు (వ్యాయోగం) (ప్రసంగం) 7 45 మద్రాసు (ఎ) వరకు 8 15 వరదరాజపుదిర్ (తమిళ నాటక) కీ (వంచనాశేఖర్) 9 30 పాండ్యూర్ కీ పెంకటరామన్ (గాత్రం) 10 మద్రాసు (ఎ) వరకు

హైదరాబాద్

ఉ 7 తెలుగువార్తలు 7-15 ఎం సుబ్రహ్మణ్యం (గాత్రం) 8 అంగమున వార్తలు 8 15 వరదరాజన్ వీణ 8-30 ఉస్మాన్ మహమ్మద్ యూసుఫ్ 8-45 జాక్ ఎ ఎక్స్ గోస్వామి కీ ఉదయాలోకనం
మం 12 30 కీర్తనాలు (రి) 12 50 మహారాష్ట్రమున వార్తలు 1 వాద్యసంగీతం (రి) 1 కదంబము (రి) 1-30 అంగ్లమున వార్తలు 1-40 వి మూర్యకుమారి (రి) 1-50 తెలుగువార్తలు
సాం 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగమున వార్తలు 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వార్తలు (అంగ్లం) 6-20 కీ వి కృష్ణన్ (గాత్రం) 7 గీతమంజరి (రి) 7 15 తమిళమున వార్తలు 7-30 వాణకోయిల్ (వ్యాయోగము) (ప్రసంగం) 7 45 కుమార మణి అయ్యర్ (గాత్రం) 9 అంగ్లమున వార్తలు 9 15 హిందీపాటలు 9 30 మద్రాసు (బి) వరకు 10 వాద్యసంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ 7 తెలుగువార్తలు 7-15 ఉదయగానము (రి) 7-30 మద్రాసు (ఎ) వరకు
మం 12 కార్నిటకల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరకు 1 గీతమంజరి (రి) 1 30 అంగ్లమున వార్తలు 1 40 పిల్లల కు గీతము (రి) 1 50 తెలుగువార్తలు 2 పొరంగి నిలయ విద్యార్థులు 2-10 హిందీపాటలు 2 30 మద్రాసు (ఎ) వరకు 4 అరణి వి కదరాంబాల్ 4 30 మద్రాసు (ఎ) వరకు
సాం 5 30 మద్రాసు (ఎ) వరకు 6-20 సాయంసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగువార్తలు 7-15 గ్రామసుల కార్యక్రమం తుర్రిదియాగ్రత (రూపకం) 7-30 నాటక కీర్తనలు (వ్యాయోగం) (ప్రసంగం) 7 45 మద్రాసు (ఎ) వరకు 8 15 వరదరాజపుదిర్ (తమిళ నాటక) కీ (వంచనాశేఖర్) 9 30 పాండ్యూర్ కీ పెంకటరామన్ (గాత్రం) 10 మద్రాసు (ఎ) వరకు

హైదరాబాద్

ఉ 7 తెలుగువార్తలు 7-15 ఎం సుబ్రహ్మణ్యం (గాత్రం) 8 అంగమున వార్తలు 8 15 వరదరాజన్ వీణ 8-30 ఉస్మాన్ మహమ్మద్ యూసుఫ్ 8-45 జాక్ ఎ ఎక్స్ గోస్వామి కీ ఉదయాలోకనం
మం 12 30 కీర్తనాలు (రి) 12 50 మహారాష్ట్రమున వార్తలు 1 వాద్యసంగీతం (రి) 1 కదంబము (రి) 1-30 అంగ్లమున వార్తలు 1-40 వి మూర్యకుమారి (రి) 1-50 తెలుగువార్తలు
సాం 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగమున వార్తలు 6 10 సాంఘిక ప్రకటనలు 6-15 వరదరాజన్ వీణ 6 30 ముజీద్ మహమ్మద్ యూసుఫ్ 6-45 గ్రామసుల కీర్తనలు 7 తెలుగువార్తలు 7-15 గ్రామసీమ కొండవీటి రాజ్యము (ప్రసంగం) ఒక గేయం (రి) మీద గాయత్రి (రూపకం) రచన: కె ఎల్ నరసింహారావు విశేషాలు మార్కెట్ దరలు వాతావరణము 7-45 కన్నడమున వార్తలు 8 ఉదయాలోకనం 8 15 శ్రీ విన్నపాల హైదరాబాదు వక్తీకరణ రచయితలు (వక్తవరెడ్డిగారి (ప్రసంగం) 8 30 జాక్ బి యస్ గోస్వామి 8 50 కానూన్ వాద్యం కాదర్ మహమ్మద్ 9 అంగ్లమున వార్తలు 9-30 పం ఎక్స్ ముగ్ధాశ్రమం.

ఆంధ్ర విశ్వకళా పరిషత్తుకు విక్రమదేవవర్మ విరాళం

ఒరిస్సా శాసనసభలో ప్రశ్నోత్తరాలు

కటకం, ఏప్రిల్ 4: ఆంధ్ర విశ్వకళా పరిషత్తుకు కైపూర్ సంస్థానం ఇచ్చే లక్షరూపాయల వార్షిక విరాళం అట్లా ఇస్తూ ఉంటారనీ అనీ నేడు ఒరిస్సా శాసనసభలో, ప్రశ్నోత్తరాల సమయంలో ప్రాణకృష్ణపరిజా గారొక ప్రశ్న వేశారు రెవిన్యూ మంత్రి పదాల త్రిపాఠీగారు ఈ విషయమై ఒరిస్సా ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ అడగలేదనీ, అయితే ఇటీవల ఆంధ్ర విశ్వకళాపరిషత్ ప్రొఫెసర్ బి గోపాలరెడ్డిగారు ఇక్కడికి వచ్చి ప్రభుత్వంలో సామాన్య సంప్రతింపులు జరిపి వెళ్ళారనీ జవాబు చెప్పారు

దివాకర్ పట్నాయక్ గారు చేసిన అనుబంధప్రశ్నకు జవాబుగా త్రిపాఠీ ఇట్లా అన్నారు ఈవిరాళం తొలూకు దస్తావేజులను స్వర్గీయ విక్రమదేవ వర్మగారు 6-12-1948 న వ్రాశారనీ, దాని ప్రకారం పాలుకు లక్షరూపాయలు ఇవ్వాలనీ, లేదా ఒక్కసారి 15 లక్షలు ఇచ్చి వేసి దీనిని రద్దుచేసుకోవచ్చునని అన్నారు ఇప్పుడు సంస్థాన వ్యవహారాలు చూస్తున్న కోర్టు ఆఫ్ వార్డ్స్‌వారు న్యాయశాస్త్ర రీత్యా ఇందులోగల పాంథకోలు పరిశీలించి, విరాళమిచ్చిన వారి మరణానంతరం విరాళం కొనసాగింప తలపెట్టిన కాస్తాతి సంస్థానానికి ఉండదని వారు అభిప్రాయ పడ్డారనీకూడా త్రిపాఠీ అన్నారు విక్రమదేవవర్మ మరణకాలంనాటికి వారు విశ్వకళా పరిషత్తుకు 2½ లక్షలు ఇవ్వవలసివున్నట్లు కూడా తెలిపారు

ఒరిస్సా ఎసెంబ్లీలో కొత్తపార్టీ

భువనేశ్వర్, ఏప్రిల్ 4 ఒరిస్సా శాసనసభలోని 12 మంది స్వతంత్ర సభ్యులు నేడు ఇండిపెండెంట్ లెజిస్లేటర్స్ గ్రూప్ అని ఒకపార్టీని స్థాపించారు అన్ని సమస్యల మీదనూ ముందుగా చర్చించి, ఇతర పార్టీలతో సహకరించేటప్పుడు ఒకపార్టీగా వ్యవహరిస్తామని పార్టీవర్గాలు ప్రకటించినవి దీనికి డా॥ ఎ పరీజా తాత్కాలిక నాయకుడుగా ఎన్నిక అయినారు

కరాచీలో ముస్లిం రాజ్యాల సమావేశం

లండన్, ఏప్రిల్ 5 ముస్లిం రాజ్యాల ప్రతినిధులు, ఒకరికొకరికి సంబంధించిన విషయాలలో, పరస్పరం సంప్రతించుకొని పరైవంతరకరు వికమత్యంతో వ్యవహరించాలనీ, ఇటి పరస్పర సంప్రతింపుల నిమిత్తం వారంతొకలిసి తగిన వ్యవస్థ ఒకదానిని ఏర్పాటు చేసుకోవాలనీ పాకిస్తాన్ అభిలషిస్తున్నది ఈవిషయాన్ని గురించి చర్చించడానికిగాను పాకిస్తాన్ 12 ముస్లిం దేశాల ప్రధాన మంత్రులను కరాచీకి ఆహ్వానించినట్లు లండన్‌లోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం ఈ వేళ అధికారరీత్యా ప్రకటించింది

సమావేశానికి ఆహ్వానించబడిన దేశాలిని —ఆఫ్ఘనిస్తాన్ ఈజిప్టు, ఇండోనీషియా, ఇరాక్, ఇరాన్, జోర్డాన్, లెబనాన్, లిబియా, సిరియా, సౌదీ అరేబియా, టర్కీ, యెమెన్ తాము జరపబోయే సమావేశంలో చర్చలన్నీ ఇష్టాగోష్ఠిగానే జరుగుతాయనీ, ప్రతినిర్ణయాన్ని పర్యవలూ పాటించి తీరాలనే నిర్బంధం ఏమీ లేదనీ, పాకిస్తాన్ స్పష్టం చేసింది

పాకిస్తాన్ రలపెటిన ఈ సమావేశం అటు ఫుకూనీస్తాన్‌కు గానీ ఇటు ఆఫ్ఘనిస్తాన్‌కు గానీ మరి ఏ యితర ముస్లిం దేశానికి గాని శ్రేయోదాయకరం కాదనీ, ఆఫ్ఘనిస్తాన్ ఈ సమావేశంలో పాల్గొనబోదనీ, ఆఫ్ఘనిస్తాన్ మంత్రివర్గం ఈ వేళ ఏకగ్రీవంగా తీర్మానించింది

లెబనాన్ ప్రభుత్వం కూడా ఈ సమావేశంలో పాల్గొనకపోవడానికి నిశ్చయించుకొన్నట్లు తెలుస్తున్నది

సోషలిస్టుపార్టీ సభ్యుల రాజీనామాలు

ఢిల్లీ, ఏప్రిలు 4 ఢిల్లీలోని సోషలిస్టుపార్టీ తాలూకు రాష్ట్రసంఘ కార్యదర్శియును కార్యనిర్వాహక కులలో 10 మందియును తమ పదవులకు రాజీనామా యిచ్చారు 70 మంది పార్టీ సభ్యులు కూడా అటుపిమ్మట తమ సభ్యత్వానికి రాజీనామా లిచ్చారు వేళంలోని ఇతర వామపక్షాలతో కలిసి పనిచేయడానికి సోషలిస్టుపార్టీ అంగీకరించడంలేదు గనుక ఈ పార్టీ సభ్యత్వం మాకు అక్కరలేదని రాజీనామా యిచ్చారు ఆ భా సోషలిస్టుపార్టీ ప్రత్యేక సమావేశము మే 4 తేదీని నాగపూరులో జరుగును జయప్రకాశ నారాయణగారు అస్వస్థతవలన పార్టీయొక్క అభిమానం యితర పక్షాలు రెండు రెట్లా ఉండాలో యీ సమావేశంలో నిర్ణయించడమును కమ్యూనిస్టులతో మాత్రం ఈ పార్టీ చేరదు ఈ రాష్ట్రంలోని ఉపఎన్నికలన్నింటి యందును ఈ పార్టీ పోటీ చేస్తుంది

పశ్చిమయూరపు రాజ్యాలతో చైనా వాణిజ్య సంబంధాలు

ఏర్పరచుకోవడాన్నిగురించి మాస్కో ఆర్థిక సమావేశంలో పెకింగ్ ప్రతినిధి సూచన

మాస్కో, ఏప్రిల్ 4 తంతో రాజకీయ సంబంధాలు ఉన్నా లేకపోయినా పశ్చిమ యూరపు రాజ్యాలతో వాణిజ్యం పెంపొందించుకోవడం సాధ్యమని చైనా విశ్వసిస్తున్నట్లు చైనా ప్రతినిధి వర్గనాయకుడు జాన్ హాన్ జెన్ నేటి ఉదయం ఇక్కడి అంతర్జాతీయ ఆర్థిక సమావేశంలో చెప్పారు

ముఖ్యంగా బ్రిటన్, ఫ్రాన్సులతో వాణిజ్యంగురించి చెబుతూ ఆయన ఇలా అన్నారు: జపాన్‌తో మాదా ఇతోధికంగా వ్యాపారం సాగించడానికి చైనా సంసిద్ధంగా ఉన్నది ఇది చైనా ప్రజలకు లాభదాయకమైనది "విదేశాలు చైనాకు తమ సరకులను విశేషంగా సరఫరా చేయవచ్చు గత కాలపు సంవత్సరాలలో చైనాలో నూలుబట్టల విక్రయం దాదాపు 14 రెట్లు పెరిగినది"

నేటి ఉదయం సమావేశంలో ఫ్రెంచి, బోలివ్, అమెరికన్, ఆస్ట్రియన్, చెకోస్లావాకియా ప్రతినిధులు కూడా ప్రసంగించారు ఇటీవల ప్రాచ్య పశ్చిమాల వాణిజ్యం తగ్గడంవల్ల సంభవించిన పరిణామాల పైన ప్రధానంగా చర్చ జరిగినది ప్రపంచ దేశాలన్నిటి మధ్య వాణిజ్యం పెంపొందించడానికి కూడా వారు కొన్ని సూచనలు చేశారు

ఆసియా, లాటిన్ అమెరికాలలోని వెనుకపడిన దేశాలకు యంత్రాలే కాక కర్మాగారాలకు కర్మాగారాలే సరఫరా చేసి, మొదట్లో కొలది కాలం వరకు వాటిని నడిపించడానికి నిపుణులను కూడా పంపడానికి సంసిద్ధంగా ఉన్నట్లు చెకోస్లావాకియా ప్రతినిధి చెప్పారు పశ్చిమ రాజ్యాలతో చెకోస్లోవాకియా జరుపుతున్న వాణిజ్యాన్ని 100 కోట డాలర్ల వరకు పెంచవచ్చునని కూడా ఆయన అన్నారు

మాస్కో సమావేశానికి ప్రతినిధి పంపిన ఒక బ్రిటిషు సంస్థనుంచి 100 రైలు ఇంజన్లు కొనడానికి చైనా ప్రతినిధి వర్గంవారు సూచించినట్లు తెలుస్తున్నది

తూర్పు రైల్వే ఏర్పాటు

ప్రభుత్వానికి రైల్వేఫెడరేషన్ విజ్ఞప్తి. ఏర్పాటును బహిష్కరించే నిశ్చయం

కలకత్తా, ఏప్రిల్ 5: ఈ పర్యాన్ని రైల్వే పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయవలసిందని అఖిలభారత రైల్వేపనివారల ఫెడరేషన్ అధ్యక్షుడు రైల్వే మంత్రి కార్యాలయానికి వ్రాసినట్లు ఫెడరేషన్ కార్యదర్శి ఎస్ గురుస్వామిగారు నేడిక్కడ తెలియజేశారు

ఏప్రిల్ 14 వ తేదీన కొత్త ఏర్పాటును ప్రారంభించవలసి జరిగిన ఏర్పాటును రద్దు రైల్వే ఫెడరేషన్ బహిష్కరిస్తుందని ఆయన విలేఖరుల గోష్ఠిలో వెలడించారు ఈలోగా తగినవర్గాలు తీసుకు నేందుకు అనుబంధ సంఘాలన్నిటికీ అధికారం ఇవ్వబడ్డదని ఆయన తెలియజేశారు

విమానంతో విసుకెత్తిన ఏనుగ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 అడవి పనిగా కొన్ని వేల మైళ్ళ విమానంలో ప్రయాణంచేయటం వల్ల ఒక ఏనుగ విసుకెత్తి, 2 మైళ్ల ఎత్తున విమానం ఎగురుతుండగానే కిందికి దిగి పోదామని ప్రయత్నించింది కాని విమానం సిబ్బంది అది వెంటనే కనిపెట్టి, దాని ప్రాణాలను కాపాడారు

బాంకాక్ నుంచి జపాన్‌లోని ఒక పర్యటనకు కంపెనీకి 3 ఏనుగులను తీసుకుని వెడుతున్న ఒక రవాణావిమానంలో, కలకత్తా ఢిల్లీలకు మధ్య ఇది జరిగింది వాటిలో ఒకటి విమానపు తలుపుకు వేసిన చిలకను తలతో ఢీకొడంతో తీయటానికి ప్రయత్నిస్తుండగా, సిబ్బందిలో ఒకరుకని పెట్టి అడ్డపడ్డాడు విమానంకిందికి దిగేవరకూ అది పిక్కడ కాపలా కాస్తూనే ఉండవలసి వచ్చింది

అలహాబాద్ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌కి ప్రమాదం

బహరాచ్, ఏప్రిల్ 4 కౌడీ-తిర్హాత్ రైల్వేలో అలహాబాద్ పోతున్న గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నేటి ఉదయం బహరాచ్ కంటోన్మెంటు దగ్గరగా అక్కడ నిలిచివున్న ఒక పైలట్ ఇంజన్ను ఢీకొట్టుకున్నది దీని వల్ల పైలట్ ఇంజన్ కొద్దిగా దెబ్బతిన్నది నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలు తగిలినవి

ఎక్స్‌ప్రెస్ మామూలు దారిన వెళ్లి వలసింది కాస్తా పొరబాటున పైలట్ ఇంజన్ ఉన్న పట్టాలమీదికి మళ్ళబడి నట్లు తెలుస్తున్నది.

హైకోర్టు జడ్జీ ఉద్యోగ కాలపరిమితి

ప్రెసిడెంట్ అధికారాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: భారత రాజ్యాంగం 876 వ సూత్రం 2వ కాలమునపటి, హైకోర్టు జడ్జీల ఉద్యోగ కాలపరిమితిని నిర్ణయించే అధికారం భారత ప్రభుత్వాధ్యక్షుడికి ఉన్నదా లేదా అన్న విషయమై పంజాబ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎరికి వెస్టన్ కేసు తీర్పు చెప్పారు ఆ సూత్రం ప్రకారం 'ఏ తరగతి కాస్టాల్లో ఏ జడ్జీ ఉద్యోగకాల పరిమితినయినా నిర్ణయించే అధికారం ప్రభుత్వాధ్యక్షుడికి ఉన్నదని ఆయన నిర్ణయించారు

పైకూడు హైకోర్టు న్యాయమూర్తి పుట్టరాజ అడ్వుగారు భారత ప్రభుత్వంమీద కేసిన ఒక దావాలో ఒక అంశాన్ని నిరీక్షరిస్తూ వెస్టన్ పై విధంగా నిర్ణయించారు

తనకు 60 సంలు వచ్చేవరకూ పదవిలో ఉండే అర్హత తనకు ఉన్నదనీ, ఆ పరిమితి పూర్తి కాకముందే తనను పదవిలో నుంచి తొలగిస్తూ ప్రభుత్వాధ్యక్షుడు జారీ చేసిన ఉత్తరువు క్రమవిరుద్ధమనీ, కాబట్టి 60 సంలు నిండే వరకూ తనకు ఆ పదవిలో ఉండేహక్కు ఉన్నదనీ అడ్వుగారు తమ దావాలో వాదించారు

కాలపరిమితి నిర్ణయించే అధికారం అధ్యక్షుడికి ఉన్నట్లు నిర్ణయంజరిగింది ఇంక ఆయ త్తరువును చేయటంలో అధ్యక్షుడు దురుద్దేశంతో ప్రవర్తించాడా లేదా అన్న విషయమై నిర్ణయం ఇవ్వవలసి ఉన్నది

వివిధ సమస్యల పరిష్కారానికి మార్గం

ఎ డి అగర్వాలాఅభిప్రాయం

బొంబాయి ఏప్రిల్ 4: తగినంతి త్వరగా దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకురావడంలో భారతదేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారమార్గం ఇమిడివున్నదని నేడు శ్రీ ఎ డి అగర్వాలా "మనప్రభుత్వ పద్ధతి" అన్న విషయాన్ని గూర్చి ఉపన్యసిస్తూ ఇచ్చట ఉద్బోధించారు

ప్రస్తుతం మనరాజ్యాంగంక్రింద మన ప్రభుత్వంచేతికే ఈదని అంతరిగే సామర్థ్యం వుంది ఇందులోనుంచి నియంత్రృత్వపద్ధతి అవసరమని కొంతమంది భావిస్తున్నారు అట్లా భావించడంలో పుచేమీలేదు అని శ్రీ అగర్వాలా స్పష్టంచేశారు

కలకత్తా, ఏప్రిల్ 4 ఇంజినీరింగ్ నిర్మాతలు, అనారుకు ఎక్కువగా నిల్వవుండిపోయి గిరాకీ ఏమీ లేనందువల్ల ఉత్పత్తిని తగ్గించారు కలకత్తాలోఇటి ఫ్యాక్టరీలు రెండు మూడుబడిపోయి తిక్కినచోట్ల ఉత్పత్తి తగ్గించారు

రాజకీయ ఖైదీల విడుదల

కలకత్తా, ఏప్రిల్ 4 బెంగాల్ రాష్ట్రములో నిర్బంధితులుగా నున్న రాజకీయ ఖైదీలను చాలామందిని బాహుళ్యంగా విడుదల చేయనుంత్వరలో వే జరుగనలదు ప్రసెంటివు డిటెన్షను ఆర్డు ప్రకారము నిర్బంధంలో ఉంచబడిన బ్లాకుమార్కెటు వ్యాపారస్థులు మాత్రమే విడుదల చేయబడరు

చాలామంది రాజకీయ నిర్బంధితులు పెరోలుమీద విడుదల చేయబడెదరు విడుదల చేయబడేవారు జట్లుగా విడుదల చేయబడెదరు ఆయా రాజకీయఖైదీల గూర్చిన సందర్భ వివరములన్నియు పరిశీలింపబడెనుపై విడుదలను గూర్చిన నిర్ణయము వారం రోజులలోచేయబడును ఆయా నిర్బంధితుల కేసు సందర్భములను పరిశీలించి విడుదలకై ఏర్పాట్లు చేయవలసినదిగా అ భా కాం కమిటి సమావేశానికి పండిత నెహ్రూ కలకత్తాకు వచ్చినప్పుడు బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి సి రాయిగారితో చెప్పారు ప్రస్తుతము ప్రెసిడెంటివు డిటెన్షను ఆర్డు ప్రకారము 2వేల మంది నిర్బంధంలో ఉన్నారు వీరిలో 92 మందికి రాజకీయాలతో సంబంధం లేదు

నిర్బంధితులైన వారిలో బెంగాలు అసెంబ్లీ సభ్యులు 8 మంది బెంగాలు లెజిస్లేటివు కవున్సిలు సభ్యులు ఒకరు, ప్రజా ప్రతినిధి సభ్యులు ఒకరు కవున్సిల్ ఆఫ్ స్టేట్సు సభ్యులు ఇద్దరు ఉన్నారు

భూమి దున్నేవారికి రక్షణ

ఉద్వాసన జరక్కుండా లాహోర్‌లో అధికారచర్య

లాహోర్, ఏప్రిల్ 4 తగిన అధికారుల అనుమతిలేకుండ భూమి కౌలు దార్లను యజమానులు బయటికి పంపివేయకూడదని లాహోర్ జిలా మేజిస్ట్రేటు ఒక ఉత్తరవు జారీచేశారు భూస్వాములు కవులుదారులను అక్రమంగ